

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 354 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 20, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

నమ్మిన వాళ్లను మోసం చేయడం గొప్పతనమా?

మంచికంటే చెడుకే విలువ ఇస్తున్నారు.

నమ్మకం చెడుగా మారుతూ నమ్మకద్రోహం మంచిగా మారుతోంది.

ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న ప్రజా ప్రతినిధులు.

వ్యవస్థలను నమ్మించి మోసం చేస్తున్న అధికారులు.

స్నేహంగా ఉంటూ మోసం చేస్తున్న ఆప్తులు, బంధువులు.

పైసాను వ్యసనంగా పెట్టుకుని నమ్మకద్రోహానికి పాల్పడుతున్నారు.

మంచి అనేది ముంచడానికి తప్ప దేనికీ పనికిరాదు.

నేటి సమాజంలో మంచిగా బతికినవాళ్లు ప్రాణాలు తీసుకుంటున్నారు.

మోసగాళ్లదే రాజ్యం... అవినీతిపరులే ఆదర్శమా? : డాక్టర్ బరిగెల శివ

# నేటి తరంలో. నమ్మకద్రోహాలు !

నమ్మకం పవిత్రమైన బంధం కాగా, నేటి సమాజంలో అదే నమ్మకాన్ని ఆయుధంగా మలుచుకుని మోసాలు, ద్రోహాలు పెచ్చరిల్లుతున్నాయి. మంచితనం ముంచడానికే పనికొస్తుందని, మోసగాళ్లదే రాజ్యమని, అవినీతిపరులే ఆదర్శంగా మారుతున్నారని డాక్టర్ బరిగెల శివ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు వ్యామోహం, స్వార్థం కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆప్తులు కూడా నమ్మకద్రోహానికి పాల్పడుతున్నారని, ఇలాంటి కుళ్లు బుద్ధి సమాజాన్ని నాశనం చేస్తోందని ఆయన హెచ్చరించారు. నిజాయితీగా బ్రతికేవాళ్లు చివరకు ప్రాణాలు తీసుకునే పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈ నమ్మకద్రోహ ధోరణి సమాజాన్ని ఎక్కడికి నడిపిస్తుందనే ప్రశ్న ఆయన లేవనెత్తారు.

- హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2

## అందెశ్రీ సంతాప సభలో జై భీమ్ సంస్థల చైర్మన్

**చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు**

**అరుదైన రచయితల్లో అందెశ్రీ ఒకరు**

**సమసమాజాన్ని కదిలించిన అందెశ్రీ గేయాలు**

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ సంతాప సభలో ఆయన కుమారుడి సాన్నిధ్యంలో జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పౌరుషం, తెలంగాణ పరువు, తెలంగాణ ప్రతిష్ట, తెలంగాణ సమసమాజ స్థాపన కోసం ఎంతో కృషి చేసిన మహానుభావులలో, కవులలో, గేయ రచయితలలో అందెశ్రీ ఒకరని కొనియాడారు. అందెశ్రీ ఆశయాల కోసం నిరంతరం కృషి చేస్తామని కుటుంబ సమేతంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్యాం శ్రీనివాస్ లెనిన్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## యువ కెరటం నేలకొరిగింది



### పసుల శివ (స్వేరో) అకాల మరణం తీరని లోటు

వరంగల్ (జై భీమ్ న్యూస్):

"యువ కెరెంట్ నేలకొరిగింది. ఒక అరుదైన స్వేరో నాయకుడు కనుమూసాడు" అని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ గుండెలు బాధతో వెల్లువెత్తారు. హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామానికి వ్యక్తిగతంగా వెళ్లి పసుల శివ (స్వేరో) కుటుంబ సభ్యులను పరామర్శించిన డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ "వారి కళ్లలో కనిపించిన నిస్సహాయ బాధ, ఆ ఇంటి మీద పడిన మహా విషాదం చూస్తుంటే మాటలు రావడమే కష్టమైంది. ఆత్మీయతలో అంతులేని బంధం ఏర్పరచుకున్న పసుల శివ ఇక మన మధ్య లేరన్న వార్త తెలిసిన క్షణం దిగ్భ్రాంతికి గురయ్యాను. స్వేరో కుటుంబానికి ఆయన ఒక బలం, ఒక ఆశ, ఒక ఆశయవంతుడు. అలాంటి వెలుగు అకాలంలో ఆరిపోవడం మన అందరి హృదయాల్లో అరిగిపోని గాయంగా మిగిలిపోయింది" అని బాధపడ్డారు. జై భీమ్ సంస్థల చైర్మన్‌గా పసుల శివ కుటుంబానికి ధైర్యం చెప్పిన ఆయన, "ఈ దుఃఖ సమయంలో స్వేరో కుటుంబం మొత్తం మీ పక్కనే ఉంటుంది. ఆయన సేవలు, మానవతా దృక్పథం ఎప్పటికీ చెరిగిపోని జ్ఞాపకాలు. ఆయన లేని లోటు ఎవరూ భర్తీ చేయలేరు. ఆయన ఆశయాలను గుండెలకు హత్తుకొని ముందుకు సాగాలని స్వేరో కుటుంబానికి పిలుపిస్తున్నాను" అని అన్నారు. స్వతంత్రంగా, స్వశక్తితో స్వేరో ఉద్యమ నేతగా ఎదిగిన పసుల శివ నిస్వార్థ సేవా దృక్పథం యువతకు ఆదర్శంగా నిలవాలని, ఆయన భౌతికంగా మాత్రమే విడిచిపెట్టారని, ఆశయాలు-ఆత్మ మన చుట్టూనే తిరుగుతుందని గుర్తు చేశారు.

## కాకతీయ యూనివర్సిటీ భద్రత గాలిలో!

మొత్తం యూనివర్సిటీకి ప్రహరీ గోడ లేకపోవడం పెద్ద ప్రమాదమే

అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల ప్రాణాలకు ముప్పు !

3

## అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు

ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి

సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ

2



# గోపాల్పూర్‌లో వ్యభిచార ముఠా గుట్టురట్టు

**నిర్వాహకురాలు సహా నలుగురు అరెస్ట్**

**హన్మకొండ, నవంబర్ 19 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచార ముఠా నడుస్తోందన్న సమాచారం ఆధారంగా వరంగల్ టాస్క్ ఫోర్స్ అధికారులు, కేయూసీ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి ఒక మహిళా నిర్వాహకురాలితో పాటు నలుగురిని అరెస్ట్ చేశారు. గోపాల్పూర్ శివాజీ నగర్ కాలనీలోని ఒక ఇంటిని దాదాపు రెండు నెలల క్రితం ఓ మహిళ అద్దెకు తీసుకుని రహస్యంగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో పోలీసులు విస్తృత దర్యాప్తు చేపట్టారు. సోమవారం రాత్రి టాస్క్ ఫోర్స్, కేయూసీ పోలీసులు కలిసి ఆ ప్రదేశంపై ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో నిర్వాహకురాలు సహా నలుగురు వ్యక్తులు అదుపులోకి రాగా, వద్ద ఉన్న రూ.4,270 నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, అరెస్టయిన వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. స్థానికంగా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తామని ఎస్సై స్పష్టం చేశారు.

# ఢిల్లీ ఘటనతో దోషులుగా కశ్మీరీలపై అనుమానాలు

**ఎక్కడికి వెళ్లినా అదోరకంగా చూస్తున్నారు**
**కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా ఆవేదన**

**శ్రీనగర్,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**

కొంత మంది చేసిన ఉగ్రవాద చర్యలు కాశ్మీర్ లోయలోని నివాసితులందర్నీ కించపరుస్తున్నాయని, అందరూ అనుమానిస్తున్నారని, కాశ్మీర్ నుంచి బయటకు వెళ్లిన వారితో మాట్లాడేందుకు ప్రజలు దూరంగా ఉంటున్నారని జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఢిల్లీ ఎర్రకోట కార్ బ్లాస్ట్‌కు పాల్పడిన ఉగ్రవాదుల్లో చాలా మంది జమ్మూ కాశ్మీర్‌కు చెందిన వారే. వైద్యులుగా ఉంటూ ఉగ్రవాదానికి పాల్పడ్డారు. 2019లో ఉగ్రవాదం అంతా ఆగిపోతుందని చెప్పింది, కానీ జమ్మూ కాశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన తర్వాత కూడా ఏమీ జరగలేదని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితిని చూస్తే, ఎవరూ తమ పిల్లల్ని కాశ్మీర్ నుంచి బయటకు పంపాలని అనుకోరని, ప్రతీచోట ప్రజలు మమ్మల్ని అవమానిస్తున్నారని, కాశ్మీరీలను దూషిస్తున్నారని ఒమర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ ఘటనకు కొంత మంది బాధ్యులు, కానీ కాశ్మీరీలందర్నీ బాధ్యులుగా చేసే వాతావరణం ఏర్పడిందని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లో రిజిస్ట్రేషన్ అయిన వాహనాన్ని నడపడం నేరంగా భావిస్తున్నారు. ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు ఘటన అనంతరం కశ్మీర్‌లోని వైద్యులు, దేశంలోని పలు విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న కశ్మీరీ విద్యార్థులను అనుమానంగా చూస్తుండటంపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తుల ఉగ్రవాద చర్యలకు కశ్మీరీ ప్రజలందరిని బాధ్యులను చేయడం సరికాదని, ఎక్కడ తమను బాధ్యులను చేస్తారోననే భయంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కూడా కశ్మీర్ ప్రజలు భయపడుతున్నారని అన్నారు. బాంబు పేలుళ్లు, పౌరలను చంపడం ఆగిపోలేదు. ఇవి ఆగాలి. కశ్మీర్‌లో ఎంతో రక్తపాతం చూశాం. ప్రస్తుత పరిస్థితుల్లో తమ పిల్లలను కశ్మీర్ బయటకు పంపేందుకు తల్లిదండ్రులెవరూ ఇష్టపడం లేదు. ప్రతిచోటా జనం కశ్మీరీలను అనుమానంగా చూస్తున్నారు. వారిపై బురద చల్లుతున్నారు' అని ఒమర్ అన్నారు. తాను జమ్మూకశ్మీర్ నెంబర్ ఉన్న వాహనంతో ఢిల్లీకి వెళ్లాలంటే ఎక్కడ ఆపి తనిఖీలు చేస్తారోనని భయపడుతున్నట్టు చెప్పారు. ఢిల్లీ పేలుడు ఘటనపై ఒమర్ అబ్దుల్లా తండ్రి, జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. వైట్ కాలర్ వైద్యులు ఈ మార్గాన్ని ఎందుకు ఎంచుకోవాల్సి వచ్చింది? దీనికి కారణం ఏమిటి? అని ప్రశ్నించారు. ఇందుకు బాధ్యులను ఈ ప్రశ్నలు అడగాలని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు. రెండు దేశాలు మరోమారు తమ సంబంధాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. స్నేహితులను మార్చవచ్చు కానీ పొరుగువారిని మార్చలేమంటూ మాజీ ప్రధాని వాజ్‌పేయి చెప్పిన మాటలనే తాను పునరావృతం చేయాలని అనుకుంటున్నానని పేర్కొన్నారు. దేశంలో మళ్లీ ఉగ్రదాడుల నేపథ్యంలో మరో ఆపరేషన్ సిందూర్ ఉంటుందేమోనని అన్నారు.

# ప్రశ్నిస్తేనే అరెస్ట్ చేస్తారా

**రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన లేదు**
**విశాఖ స్టీల్‌పై చంద్రబాబుకు అసహనం ఎందుకో**
**మీడియా సమావేశంలో మండిపడ్డ వైకాపా నేత బొత్స**

**విజయనగరం,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**



రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని మండలి ప్రతిపక్ష నేత, వైసీపీ నాయకులు బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ..అన్నారు.. స్టీల్ ప్లాంట్‌పై మీ వైఖరేంటని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. అంత అసహనం దేనికి అన్నారు. ఇంతకీ, రాష్ట్రంలో ప్రభుత్వం రాజ్యాంగ బద్దంగా పని చేస్తుందా అనే అనుమానం వస్తుంది.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇష్టారాజ్యంగా పాలన సాగిస్తున్నారు.. ఈ ప్రభుత్వ పాలనలో చట్టానికి గౌరవం లేదు.. వెంకటరెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి రోజంతా తిప్పి కోర్టులో పెట్టారు.. జడ్జి చీవాట్లు పెట్టి బెయిల్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, సీఐ సతీష్ కుమార్ పై తీవ్ర ఒత్తిడి తెచ్చారు అందుకే ఆత్మ హత్య చేసుకున్నాడు అని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇది ప్రభుత్వ హత్యే అని నేను అంటున్నాను, వచ్చి నన్ను అరెస్టు చెయ్యండి అని సవాల్ విసిరారు. అధికారం ఉంటే మీ ఇష్టం వచ్చినట్టు చేస్తారా.. అన్ని రోజులు ఒకలానే ఉండవు అని చెప్పుకొచ్చారు. మా అభిప్రాయాలని నిర్మోహమాటంగా చెప్తాం, చెప్తూనే ఉంటాం.. ఇక, స్టీల్ ఎ÷-లాంట్ పై చంద్రబాబు వ్యాఖ్యలు బాధ్యతగా లేవు.. అంత అసహనం ఎందుకు..? అని ప్రశ్నించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శాసన మండలిలో తీర్మానం చెయ్యమంటే ప్రభుత్వం ఎందుకు ముందుకు రాలేదు..? అని అడిగారు. మా హయాంలో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం, మీరెందుకు అలా చెయ్యడం లేదన్నారు. అయితే, విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయి, అందుకే అడుగుతున్నాం, ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ అడిగారు. మీరు చేసేది రాజ్యాంగ బద్ధమైన పాలన అనుకుంటున్నారా..?.. తాలిబన్ల పాలన అనుకుంటున్నారా..?.. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే బాధేస్తుంది.. తప్పు చేస్తే శిక్షించండి.. అక్రమ కేసులు పెట్టి వేధించడం సరికాదు అని ఆయన పేర్కొన్నారు.

# నేటి తరంలో నమ్మకద్రోహులు !

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

నమ్మకద్రోహం సహించరానిదని డాక్టర్ బరిగెల శివ అన్నారు. ఎంతో ప్రయాసపడి సంపాదించుకున్న నమ్మకం ఒక్క మోసంతో పటాపంచలైపోతుందని అన్నారు. నేటి సమాజంలో ఎంత ఎక్కువగా నమ్మితే అంత ఎక్కువగా మోసం చేస్తున్నారని, దానికి ప్రధాన కారణం మనుషులు నిజాయితీగా బ్రతకకపోవడమేనని అన్నారు. సమాజం మొత్తం అవినీతిపరుల చుట్టూ, అక్రమార్కుల చుట్టూ, మోసగాళ్ల చుట్టూ తిరుగుతుందని, దాన్ని కాపాడుకోవడం కోసం నిజాయితీగా బ్రతుకుతున్న వ్యక్తులు చివరకు తమకు తామే ప్రాణాలు తీసుకోవాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎక్కువగా పైసా వ్యాపారాల్లో నమ్మకద్రోహం జరుగుతుందని, వంద రూపాయలు సంపాదించినవాడు ఆనందంగా భోజనం చేసి నిద్రపోగలడని, అయితే 100 కోట్లు సంపాదించినవాడు ఏం తింటాడో తెలియక, నిద్ర పట్టక, అక్రమ సంపాదన కోసం ఆలోచిస్తూ, అత్యాశ ఆలోచనలకు లోనై ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. నమ్మకంగా ఉంటూనే నమ్మకద్రోహం చేయడంలో చాలా సులభమైన మార్గాలను వెతుక్కుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. ఎక్కువ శాతం నమ్మకద్రోహం డబ్బు సంపాదన విషయంలోనే జరుగుతుందని, ప్రధానంగా వ్యక్తిగత స్వార్థాల కోసం పవిత్రమైన నమ్మకాన్ని ద్రోహంగా మలుచుకుంటున్నారని విమర్శించారు. ఎక్కువగా ఎవరిని నమ్ముతామో వాళ్లే పచ్చి మోసం చేస్తున్నారని అన్నారు. వ్యక్తుల లోపల స్వార్థం ముదిరిన కొద్దీ ద్రోహం చేయాలనే ఆలోచనలతోపాటు స్వార్థంతో అభివృద్ధి చెందాలనే ఆలోచనలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. వ్యవస్థలను మోసం చేయడంలో అధికారులు, ప్రజలను మోసం చేయడంలో ప్రజా ప్రతినిధులు, స్నేహితులను మోసం చేయడంలో స్వార్థపరులు %-% ఎవరికి వారే రెట్టించిన దుర్బుద్ధితో మోసాలకు పాల్పడుతున్నారని, వాటన్నిటికీ కాలమే సమాధానం చెబుతుందని అన్నారు. మోసాలను పెంచి పోషిస్తున్నది ఎక్కువగా అవినీతి, అక్రమార్కులేనని, వారి అధికార పలుకుబడి మూలంగా మోసాలు ఎలా చేయాలో స్వార్థపరులకు తర్ఫీదు ఇచ్చే స్థాయికి ఎదిగారని అన్నారు. మనస్సాక్షిని చంపుకుని నిజాయితీకి దూరంగా బ్రతకడం కూడా ఒక బ్రతుకేనా? అంటూ ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా విమర్శిస్తున్నారని అన్నారు. అవకాశవాదం మనిషిని ఎంతలా దిగజారుస్తుందంటే కేవలం పైసా అనే వ్యామోహం చుట్టూ పరిభ్రమించేలా చేస్తుందని అన్నారు. నమ్మకంగా ఉంటూనే మనుషుల లోపల ఇంత కుళ్లు బుద్ధి ఎలా తయారవుతుందో భగవంతుడికి కూడా అర్థం కాకుండా పోతుందని అన్నారు. జగత్స్వరూపిణిని నమ్ముతూ, భగవంతుని విశ్వసిస్తూ భయంకరమైన కుళ్లు కుతంత్రాలను మనసులో పెట్టుకుని వాటిని సమాజంపై వెదజల్లుతూ విషం కక్కు తుండడం ప్రకృతి కూడా సహించలేకపోతుందని అన్నారు. నేటి సమాజంలో మోసం చేయాలనుకునే వాళ్లు ఎక్కువగా గ్రూపులను సిద్ధపరచుకుంటున్నారని, ఒకరు పోతే మరొకరు నాశన వ్యవస్థలు తయారు చేస్తూ, నిజాయితీగా బ్రతుకుతున్న వ్యక్తులపై సమాజ ద్రోహుల ముద్ర వేసే ప్రయత్నంలో గుర్తు తెలియని వ్యక్తులను పరిచయాల కోసం పంపిస్తూ, నిజాయితీపరుల సమాచారాన్ని రాబట్టుకుని, రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఒకనికంటే మరొకడు వాళ్లను ఎలా అణిచివేయాలో పన్నాగాలు పన్నుతున్నారని అన్నారు. ఎక్కువ మంది మోసగాళ్లను, వ్యభిచారులను, నమ్మకద్రోహులను, దుర్మార్గులను, మూరు?లను, వ్యసనపరులను, అవకాశవాదులను, అవినీతిపరులను, అక్రమార్కులను, జైలు జీవితాలు గడిపి సమాజాన్ని చెడగొట్టే వ్యక్తులను నమ్మినంత సులభంగా నిజాయితీపరులను, సమాజ బాగు కోరుకునేవాళ్లను, ప్రజాస్వామ్యాన్ని రక్షించేవాళ్లను, రాజ్యాంగానికి కవచంగా నిలబడేవాళ్లను నమ్మడంలో పూర్తి బద్ధకాన్ని ప్రదర్శిస్తూ సమాజ రక్షణను ప్రభావితం చేస్తూ నమ్మకద్రోహాలకు ప్రధాన కారకులుగా చలామణి అవుతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా నమ్మశక్యంగా లేని భయంకరమైన మోసం ఏమిటంటే అధికారమనే పదవి మోజులో ఎక్కువ నమ్మకద్రోహం జరుగుతుందని, అది కేవలం పైసకే సాధ్యమవుతుందని అన్నారు. పైసా సంపాదన కోసం చాలా చోట్ల అధికారులు రోడ్లపై కనిపించే పశువుల వ్యర్థ పదార్థాలు తినే స్థాయికి దిగజారిపోయి విధులు నిర్వహిస్తున్నారని, వాటి వల్ల ఎక్కువ శాతం న్యాయంగా జీవిస్తున్న సాధారణ ప్రజలకే తీవ్రమైన మోసం జరుగుతుందని, అధికారులు చూపిస్తున్న వ్యసన క్రియల వల్ల విపరీతమైన నమ్మకద్రోహం జరుగుతుందని అన్నారు. వ్యవస్థల పట్ల వక్రబుద్ధి ప్రదర్శించేవాళ్లు నమ్మకద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు. వ్యవస్థలను ఆసరాగా చేసుకుని అక్రమ మార్గాల్లో డబ్బులు సంపాదించుకుంటూ, అందనంత ఎత్తుకు ఎదుగుతూ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, వ్యవస్థలలోని ఆస్తులను తప్పుడు మార్గాల్లో లాగేసుకుంటూ పలువిధాల అన్యాయాలకు పాల్పడుతున్నారని అన్నారు. దేశంలో ఎక్కడ చూసినా ప్రతి వ్యవస్థలో నమ్మకద్రోహం పెచ్చరిల్లుతుందని, దానికి ప్రధాన కారణం వ్యవస్థల్లో స్వార్థపరులు నిస్వార్థపరులను అణిచివేస్తూ, అధికార హోదాలను అడ్డం పెట్టుకుని దుర్బల జీవితాలను పెంచి పోషిస్తున్నారని అన్నారు. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో పసిగట్టలేనంత వేగంగా కుళ్లిపోతున్న నమ్మకద్రోహ స్థితిలోకి సమాజాన్ని నెట్టివేస్తున్నారని, స్వార్థపరులు తమ కుండబద్ద వ్యసనాన్ని, వ్యర్థ బుద్ధిని అలవాటుగా మార్చుకుని నిస్వార్థపరులు, నిజాయితీపరుల జీవితాలను నాశనం చేయడానికి త్రివిక్రమంగా శ్రమిస్తున్నారని, అలాంటి వాళ్లను పసిగట్టడానికి నిజాయితీపరులు, నిస్వార్థపరులు ఎప్పటికప్పుడు మేలుకొని ఉండాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, సాంకేతిక పరికరాలు పెరిగిపోతున్న నేటి రోజుల్లో స్వార్థపరులు అంతకంటే ఎక్కువగా పెరిగిపోయి సమాజ దృష్టిలో పశువుల కంటే హీనంగా బ్రతుకుతున్నారని గుర్తు చేశారు. సమాజం పట్ల వ్యక్తిగత బాధ్యతతో నిజాయితీగా నిలబడే వ్యక్తులు ఎప్పుడూ చెదిరిపోరని, అలాంటి వాళ్లకు కష్టాలు, ప్రమాదాలు, మోసాలు, నమ్మకద్రోహాలు, అణచివేతలు ఎదురైనప్పుడు భగవత్స్వరూపం ఆదుకుంటూ అండగా నిలుస్తుందని, అది కేవలం నిజాయితీగా బ్రతికేవాళ్లకు మాత్రమే సాధ్యమని విశ్వాసం వ్యక్తం చేశారు. జై భీమ్ సంస్థ ప్రదర్శిస్తున్న నీతి, నిజాయితీ కేవలం సమాజ రక్షణకు అంకితభావంగా ఉంటుందని అన్నారు. ఈ రోజుల్లో ప్రపంచ దేశాలన్నీ జై భీమ్ నినాదాన్ని పలుకుతున్నాయంటే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం భారతదేశానికే కాదు, ప్రపంచ దేశాలకు కూడా రక్షణ కవచంలా ఉందని, దాన్ని అపహాస్యం చేస్తున్న ప్రతి వ్యక్తి సమాజానికి వ్యతిరేకంగా పనిచేసే నమ్మకద్రోహులని గట్టిగా చెప్పారు. నిజాయితీగా బ్రతకాలంటే, నిస్వార్థంగా జీవించాలంటే రాక్షసుల్లాంటి వ్యక్తులను ఎదుర్కోవాల్సి ఉంటుందని మరోసారి గుర్తు చేశారు.

# మెదక్ జిల్లా ఎస్సై అరెస్టుపై ఏసీబీని ప్రశంసించిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్

**హైదరాబాద్, నవంబర్ 19 (జై భీమ్ న్యూస్):**

మెదక్ జిల్లాలోని టేక్మల్ సబ్-ఇన్‌స్పెక్టర్‌ను అవినీతి ఆరోపణలపై పకడ్బందీగా అరెస్టు చేసిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శ్రీ బి. శివధర్ రెడ్డి బుధవారం అభినందించారు. ఆయన ఏసీబీ డీజీ చారు సిన్హాతో పాటు ఏసీబీలోని ఇతర అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, అవినీతిపరులైన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని ఏసీబీకి సూచించారు. లంచం తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న టేక్మల్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేసిన తర్వాత స్థానిక ప్రజలు పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్న సంఘటనపై పోలీసు అధికారులు, సిబ్బంది తమ పనితీరుపై స్వీయ పరిశీలన చేసుకోవాలని డీజీపీ సూచించారు. ఈ సంఘటన పోలీసుల పట్ల ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని, ప్రజలు అవినీతిని ఏ మాత్రం ఓర్చుకోరని, పోలీసుల నుంచి శాంతిభద్రతలు, చక్కని పోలీసింగ్‌ను కోరుకుంటారని, అవినీతిపరుల పట్ల నిర్దయగా వ్యవహరిస్తారని డీజీపీ అభిప్రాయపడ్డారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై పర్యవేక్షణ చేసే అధికారుల లోపమేనని భావిస్తానని, వారిపైనా చర్యలు తీసుకుంటామని డీజీపీ హెచ్చరించారు. పోలీసు అధికారులు, సిబ్బంది నీతి, నిజాయితీతో పని చేయాలని ఆయన ఆదేశించారు.

# హిందూ మహిళలు మేల్కోవాలి

**ఆస్తులుంటే వీలునామా రాయండి**
**సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**

దేశంలో హిందూ మహిళల ఆస్తులపై గత కొన్నేళ్లుగా వివాదాలు చోటుచేసుకుంటున్న వేళ సుప్రీంకోర్టు కీలక సూచన చేసింది. హిందూ మహిళ ఆస్తి కోసం పుట్టింటివారు, అత్తింటి వారు కోర్టు మెట్లు ఎక్కుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళలు తమ మరణానంతరం ఆస్తిపై వివాదం లేకుండా ఉండాలంటే.. వారు బతికి ఉండగానే ఆస్తి ఎవరికి చెందాలనే విషయంలో స్పష్టంగా వీలునామా రాయాలని సూచించింది. మహిళకు పిల్లలు లేకపోతే ప్రస్తుత హిందూ వారసత్వ చట్టం ప్రకారం ఆమె ఆస్తి మొదటగా భర్త కుటుంబానికి వెళ్లే అవకాశం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది. కానీ చాలా సందర్భాల్లో ఆస్తి విషయమై మహిళ పుట్టింటి వాళ్లకు, అత్తింటి వారికి మధ్య వివాదాలు చెలరేగుతున్నాయని పేర్కొంది. వివాహానంతరం మహిళ గోత్రం మారుతుందన్న సంప్రదాయ అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావిస్తూ.. వివాహం తర్వాత మహిళపై ప్రధాన బాధ్యత భర్త కుటుంబానిదే అవుతుందని పేర్కొంది. కానీ పిల్లలు లేని మహిళల ఆస్తుల విషయంలో, విడాకులు తీసుకోకుండా భర్తకు దూరంగా ఉంటున్న మహిళల ఆస్తుల విషయంలో వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కారణంగా వారసత్వ హక్కుల్లో తలెత్తే సమస్యలు పరిష్కరించేందుకు ప్రీ?లిటిగేషన్ మిడియేషన్ (మధ్యవర్తిత్వం) తప్పనిసరి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మధ్యవర్తిత్వంలో వచ్చే ఒప్పందాలను కోర్టు తీర్పు (డిక్రీ) గా పరిగణించాలని తెలిపింది. కొంతమంది న్యాయవాదులు ప్రస్తుత వారసత్వ చట్టంలోని సెక్షన్ 15(1)(బి) వివక్షాత్మకమని అభిప్రాయపడుతున్నారని, దాన్ని మార్చాలంటే చట్టసవరణ చేయాలని, అది పార్లమెంట్ చేయాల్సిన పని మాత్రమేనని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది.

# మెదక్ జిల్లా ఎస్సై అరెస్టుపై ఏసీబీని ప్రశంసించిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్

**హైదరాబాద్: నవంబర్ 19:**


మెదక్ జిల్లాలోని టేక్మల్ సబ్-ఇన్‌స్పెక్టర్‌ను అవినీతి ఆరోపణలపై పకడ్బందీగా అరెస్టు చేసిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శ్రీ బి. శివధర్ రెడ్డి బుధవారంనాడు అభినందించారు. ఆయన ఏసీబీ డీజీ చారు సిన్హాతో పాటు, ఏసీబీలోని ఇతర అధికారులు మరియు సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ అవినీతిపరులైన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని ఏసీబీకి సూచించారు. లంచం తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న టేక్మల్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేసిన అనంతరం స్థానిక ప్రజలు సంబరాలు చేసుకున్న సంఘటనపై పోలీసు అధికారులు, సిబ్బంది తమ పనితీరుపై స్వయంగా సమీక్ష చేసుకోవాలని డీజీపీ సూచించారు. లంచం తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారి అరెస్టుపై స్థానిక ప్రజలు పటాకులు కాల్చి బహిరంగంగా సంబురాలు జరుపుకునే సంఘటన ప్రజల నుంచి ఒక బలమైన సందేశాన్ని పంపుతుందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అభిప్రాయపడ్డారు. ఆ సంఘటన పోలీసుల పట్ల ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. ప్రజలు అవినీతిని ఏ మాత్రం ఉపేక్షించరని, పోలీసుల నుంచి వారు శాంతిభద్రతలను, చక్కని పోలీసింగ్‌ను కోరుకుంటారని, ప్రజలను పీడించేవారి పట్ల నిర్దయగా ఉంటారని ఈ సంఘటన రుజువు చేసిందని ఆయన అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై పర్యవేక్షణ చేసే అధికారుల లోపమేనని భావిస్తానని, వారిపైనా చర్యలు తీసుకుంటామని డీజీపీ హెచ్చరించారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది నీతి, నిజాయితీతో పని చేయాలన్నారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

**తాజాగా తులంపై 100 పెరుగుదల**

**హైదరాబాద్,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**

బంగారం ధరలు కొనుగోలుదారులకు మళ్లీ షాక్ ఇచ్చాయి. ధరలు తగ్గినట్టే తగ్గి మరోసారి పైకి కదిలాయి. మార్కెట్‌లో మంగళవారం ధర భారీగా దిగివచ్చినప్పటికీ తాజాగా బుధవారం మళ్లీ పెరిగింది. డిమాండ్ బలంగా ఉండడంతో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ధర పెరిగినట్లుగా ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. 24 క్యారెట్ల బంగారంపై రూ.1500 పెరిగి తులానికి రూ.1,27,300కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1500 పెరిగి తులానికి రూ.1,26,700కి చేరుకుంది. అదే సమయంలో వెండి ధర సైతం భారీగానే పెరిగింది. రూ.4వేలు పెరిగి కిలోకు రూ.1.60లక్షలకు ఎగిసింది. దాంతో మూడురోజుల తర్వాత ధరలు బులియన్ మార్కెట్‌లో ధరల తగ్గుదలకు బ్రేక్ పడినట్లయ్యింది. యూఎస్ లేబర్ మార్కెట్‌లో బలహీనమైన సంకేతాలు వడ్డీ రేట్ల తగ్గింపు ఆశలను సజీవంగా ఉంచాయని విశ్లేషకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా స్పాట్ గోల్డ్ వరుసగా రెండో సెషన్‌లో పెరిగాయి. ఔన్స్‌కు 1.14 శాతం పెరిగి 4,114.01 డాలర్లకు చేరుకుంది. ఔన్సుకు వెండి ధర 3.09 శాతం 52.26 డాలర్లకు పెరిగింది. బుధవారం రాత్రి ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ అక్టోబర్ సమావేశం వివరాలు వెల్లడికానుండగా.. పెట్టుబడిదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని.. దాంతో స్పాట్ గోల్డ్ 4,084 డాలర్ల కంటే ఎక్కువగా ట్రేడ్ అవుతోందని తెలిపారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో బంగారం ధరలను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.1,24,860 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,14,450 పలుకుతున్నది. ఇక కిలో వెండి రూ.1.76లక్షల వద్ద ట్రేడవుతున్నది.



# అందెశ్రీ సంతాప సభలో జై భీమ్ చైర్మన్

**చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు**
**అరుదైన రచయితల్లో అందెశ్రీ ఒకరు**
**సమ సమాజాన్ని కదిలించిన అందెశ్రీ గేయాలు**

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్):**

ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ సంతాప సభలో ఆయన కుమారుని సాన్నిధ్యంలో జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ పా ల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పౌరుషం తెలంగాణ పరువు తెలంగాణ ప్రతిష్ట తెలంగాణ సమసమాజ స్థాపన కొరకు ఎంతో కృషి చేసిన మహానుభావులలో కవులలో గేయ రచయితలు అందెశ్రీ ఒకరని కొనియాడారు. అందెశ్రీ ఆశయాల కోసం నిరంతరం కృషి చేస్తామని కుటుంబ సమేతంగా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ శ్యాం శ్రీనివాస్ లెనిన్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పండిత జవహర్‌లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారిన వేళ



**వికారాబాద్ జిల్లా (జై భీమ్ న్యూస్):**

పండిత జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో "స్వయం పరిపాలన దినోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. వివిధ పాత్రల్లో (కలెక్టర్, డీఈఓ, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు మొదలైనవి) విద్యార్థినులు అద్భుతంగా నటించారు. ఉపాధ్యాయులుగా టీఎల్‌ఎం చార్టుల ద్వారా సరళంగా బోధన చేశారు. పీటీ మాస్టర్లుగా ఆటలు ఆడించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ. విజయ్ కుమార్ మాట్లాడుతూ, నిజ జీవితంలో ఈ వృత్తులను ఎంచుకోవాలని, చిన్నప్పటి నుంచి మంచి నడవడికతో పెద్దలను గౌరవించి, సమాజం పట్ల అంకితభావంతో ఉండాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. శ్రీవిద్య, బి. నాగలక్ష్మి, పి. రాజమణి, ఎం. అంజనీ కుమారి, రామానుజమ్మ, ఎన్. రమాదేవి, ఫర్జానా బేగం, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఆర్ఓ కొనసాగింపులో పలుకుబడి

**సుదీర్ఘకాలంగా డిప్యూటేషన్‌లో పనిచేస్తున్న సీపీ పిఆర్ఓ మోహనకృష్ణ**
**మిగతా వాళ్లకు అవకాశం కల్పించాలని వెల్లువెత్తుతున్న వినతులు**
**సీపీ కార్యాలయ సమన్వయ లోపానికి కారణమవుతున్నాడని పలు విమర్శలు**
**కదలడు.. వదలడు**

**వరంగల్ (జై భీమ్ క్రైమ్)**




ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్‌గా ఉన్నా కమిషనర్ ఆఫీసులోనే పాతుకుపోయిన ప్రభావం! పోలీస్ కమిషనర్ పీఆర్ఓ సుదీర్ఘకాలంగా ఒకేచోట పదవి నిర్వహిస్తుండడం వల్ల పలు విమర్శలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి. కమిషనర్ స్థాయి వరకు పాతుకుపోయే స్థాయి ప్రభావం చూపిస్తూ, ఏసీపీ స్థాయి అధికారులు కూడా ఇబ్బంది పడేలా అధికారాలు చలాయిస్తున్నాడని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. "మొత్తం నేనే బాస్" అన్నట్టుగా ప్రవర్తిస్తూ 30 శాతం అదనంగా డబ్బులు తీసుకోవడం, ఫోటో తీయాలంటే ప్రత్యేక ఛార్జ్ వసూలు చేయడం, గతంలో ఎన్నో ఫిర్యాదులు వచ్చినా ఇప్పటికీ ఒక్క చర్య కూడా తీసుకోలేని పరిస్థితి! ప్రజలకు సేవ చేయాల్సిన పోలీస్ వ్యవస్థలో ఇలాంటి యాంటీ-పీపుల్ ప్రవర్తన మీద ప్రశ్నలు మరింతగా మంటలేసుతున్నాయి. తక్షణమే మారుస్తూ కొత్త వాళ్లకు అవకాశం కల్పించాలని ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు కోరుతున్నారు. ఉన్నతమైన అధికార హోదా కలిగిన సీపీ కార్యాలయ అనుసంధానాన్ని, సమన్వయాన్ని పూర్తిగా లోపించే విధంగా పిఆర్ఓ వ్యవహార శైలి నడుస్తుందని పలువురు భావిస్తున్నారు. గతంలో పెద్ద ఎత్తున అభియోగాలు, విమర్శలు ఉన్నప్పటికీ నేటి వరకు కొనసాగిస్తూ మార్చకపోవడం వెనకాల ఉన్నతాధికారుల ఒత్తిడితోపాటు మాట సహాయంతో కూడిన సిఫారసులు ఉన్నట్లుగా పలువురు మేధావులు భావిస్తున్నారు. డిప్యూటేషన్ నియమాలకు విరుద్ధంగా కొనసాగుతున్న సీపీ పిఆర్ఓను మారుస్తూ కొత్త వాళ్లకు అవకాశం కల్పించాలని కోరుతున్నారి.

# కాకతీయ యూనివర్సిటీ భద్రత గాలిలో!

**మొత్తం యూనివర్సిటీకి ప్రహరీ గోడ లేకపోవడమే పెద్ద ప్రమాదమే**
**అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల ప్రాణాలకు ముప్పు!**




**హన్మకొండ (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ మొత్తం చుట్టూ ఇప్పటికీ ప్రహరీ గోడ లేకపోవడం ఆశ్చర్యకరం మాత్రమే కాదు, విద్యార్థుల భద్రతను నేరుగా ప్రమాదంలోకి నెట్టే బాధ్యతారాహిత్యం. రోజూ వేలాది మంది విద్యార్థులు, మహిళా హాస్టళ్లు, రీసెర్చ్ బ్లాక్స్, లైబ్రరీఅన్నీ బహిర్గతంగా ఉండటం వల్ల యూనివర్సిటీ ఎవరికైనా ఓపెన్ గ్రౌండ్‌లా మారిపోయింది.

**అక్రమ ప్రవేశాలు..**

రాత్రివేళల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం.. మహిళా హాస్టళ్లకు పెరుగుతున్న రిస్క్.. సీసీ కెమెరాల కొరత, వెలుతురు లేని ప్రదేశాలు.. ఇన్ని ప్రమాదాలు బయటపడుతున్నా"ప్రహరీ గోడ ఎప్పుడు పెడతారు?" అనే ప్రశ్నకు అధికారులు ఇంకా సమాధానం చెప్పలేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల భద్రతకు హామీ ఇవ్వలేని పరిస్థితిలో%ా% కాకతీయ యూనివర్సిటీ నిజంగా సేఫ్ క్యాంపస్ అంటారా? అన్న ప్రశ్న ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చగా మారింది.

# నిజామాబాద్ టౌన్‌ప్లానింగ్‌లో ఎసిబి సోదాలు

**పలు ఫిర్యాదులు రావడంతో రంగంలోకి ఎసిబి**

**నిజామాబాద్,నవంబర్19(జై భీమ్ న్యూస్):**

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ భవనంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఉదయం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని వివిధ విభాగాలలో తమ పనుల నిమిత్తం జనాలతో హడావిడిగా ఉన్న సమయంలో ఒక్కసారిగా ఏసీబీ అధికారులు వచ్చి నేరుగా టౌన్ ప్లానింగ్ కార్యాలయంలోకి వెళ్లారు. దీంతో ఏం జరిగిందోనని అధికారులు, సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై పలు ఆరోపణలు రావడంతో ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. టౌన్ ప్లానింగ్ విభాగంలో పలువురు సిబ్బంది పై పలు ఫిర్యాదులు రావడంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించినట్లు సమాచారం. కాగా, టౌన్ ఎ÷-లానింగ్ కార్యాలయంలో ఏసీబీ బృందం ÷ళ్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పూర్తి సమాచారం తనిఖీల అనంతరం వెల్లడిస్తామని ఏసీబీ అధికారి పేర్కొన్నారు.

# డాక్టరేట్ పొందిన గడ్డె శృతి

**హన్మకొండ, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**



మోయినాబాద్ మండలంలోని చైతన్య (డీమ్డ్ టూ బి యూనివర్సిటీ) హిమాయత్‌నగర్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఫార్మసీ విభాగానికి చెందిన గడ్డె శృతికి పీహెచ్‌డీ డిగ్రీని విశ్వవిద్యాలయం ఘనంగా ప్రదానం చేసింది. శృతి "ప్రాస్పెక్టివ్ అండ్ రెట్రోస్పెక్టివ్ స్టడీస్ ఆన్ డయాబెటిస్ మెల్లిటస్ పేషెంట్స్" అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్.డి.) డిగ్రీని అందుకున్నారు. ఆమె పరిశోధన డయాబెటిస్ రోగుల చికిత్సా విధానాలు, ఆరోగ్య ఫలితాలు, జీవన ప్రమాణాలపై ముందస్తు, గత వైద్య సమాచారం ఆధారంగా సమగ్ర విశ్లేషణ చేయడం ద్వారా ఫార్మసీ రంగంలో విలువైన సమాచారాన్ని అందించిందని విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. ఈ పరిశోధనను ఆమె ఆచార్య శంకరయ్య పులిగిళ్ల పర్యవేక్షణలో పూర్తి చేశారు. డిగ్రీని విశ్వవిద్యాలయ చాన్సలర్ డాక్టర్ సి. హెచ్.వి. పురుషోత్తం రెడ్డి అధికారికంగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫార్మసీ రంగంలో నాణ్యమైన పరిశోధనలు దేశ ఆరోగ్యాభివృద్ధికి కీలకం. సమాజానికి ఉపయోగపడే పరిశోధనలను ప్రోత్సహించడం చైతన్య విశ్వవిద్యాలయ ధ్యేయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్. సాత్విక రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఎం. రవీందర్, డీన్ (రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్) ఆచార్య క్రిస్టఫర్, డీన్ (అడ్మినిస్ట్రేషన్) ఆచార్య ఎ. రాజు, డీన్ (ఫార్మసీ) డాక్టర్ జి. కుమారస్వామి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య బి. రాజేందర్ రెడ్డి, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

**నేటినుంచి 23 వరకు ఓటర్ల జాబితా సవరణలు**
**ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ**

హైదరాబాద్,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఇటీవల కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. డిసెబర్‌లో ఎన్నికల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో కసరత్తు మొదలయ్యింది. ఇందులో భాగంగా పంచాయతీల్లో ఓటరు జాబితా మరోసారి సవరణకు ఎస్‌ఈసీ షెడ్యూలు ప్రకటించింది. రాష్ట్రంలో డిసెంబరు రెండో వారంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు వెలువడే అవకాశం ఉంది. అదే నెలాఖరులోపు పంచాయతీ ఎన్నికల పక్రియ పూర్తిచేసే వీలుంది. డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాల తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు మంత్రిమండలి నిర్ణయం నేపథ్యంలో ఈ పక్రియపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించాయి. గురువారం 20వ తేదీ నుంచి ఈనెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది. 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ, 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం, 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈమేరకు జిల్లా పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ చేశారు.సోమవారం మంత్రిమండలి భేటీలో 'స్థానిక' ఎన్నికలపై విస్తృతంగా చర్చ జరిగింది. రిజర్వేషన్ల అమలు, రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు, న్యాయనిపుణుల సలహాలపై పంచాయతీరాజ్‌శాఖ నివేదిక ఇవ్వగా దానిపై మంత్రులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈనెల 24న హైకోర్టులో విచారణ గురించి చెప్పారు. మార్చి 31లోపు పంచాయతీ ఎన్నికలను పూర్తి చేస్తేనే కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు.

# వరంగల్‌లో డిసెంబర్ 10-12 తేదీల్లో జరగనున్న పిడిఎస్యు 23వ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు ప్రచార వేగం

**సుబేదారి ఆర్ట్స్ కాలేజీలో వాల్ రైటింగ్ ప్రారంభం౹ మాజీ జిల్లా అధ్యక్షుడు రాచర్ల బాలరాజు**




**హన్మకొండ, నవంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

పిడిఎస్యు ఆధ్వర్యంలో డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 23వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలనే లక్ష్యంతో ప్రచార కార్యక్రమాలు జోరందుకున్నాయి. ఈ క్రమంలో హనుమకొండలోని సుబేదారి ఆర్ట్స్ కాలేజీ సెంటర్ వద్ద పిడిఎస్యు నాయకులు వాల్ రైటింగ్ చేపట్టారు. వాల్ రైటింగ్ కార్యక్రమానికి పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు రాచర్ల బాలరాజు శ్రీకారం చుట్టారు. అనంతరం మాట్లాడుతూ ఆయన, విప్లవాల కిల్ల వరంగల్‌లో జరుగుతున్న 23వ పిడిఎస్య%బ%'%ం% రాష్ట్ర మహాసభలు విద్యార్థి ఉద్యమ దిశగా చారిత్రాత్మకంగా నిలుస్తాయి. విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామ్య వర్గాలు అందరూ ఈ మహాసభలను విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు. అలాగే సభల నిర్వహణ, ఏర్పాట్లు, ప్రచారం కోసం ఆర్థిక సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పిడిఎస్యు అధ్యక్ష%-%కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్, అలాగే పిడిఎస్యు నాయకులు అజయ్, రాజేష్, అనిల్, కళ్యాణ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసనకు పిలుపు.. 20న చలో హైదరాబాద్



**హన్మకొండ, నవంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

రెండు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) తెలంగాణ ఉద్యోగులు ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఎన్‌హెచ్‌ఎం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న ఈ మహా ధర్నాలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొననున్నారు. ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సెప్టెంబర్, అక్టోబర్ నెలల వేతనాలు ఇప్పటికీ పెండింగ్‌లో ఉండడం, అలాగే ఏడు నెలల పీఆర్సీ ఏరియర్స్ విడుదల చేయకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వేతనాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఉద్యోగులు వినతిపత్రం సమర్పించారు. గురువారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ కోటి కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించే మహా ధర్నాకు వెళ్లే ముందు ధర్మసాగర్ మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం పల్లెదవఖాన డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఫార్మసిస్టులు, ఏఎన్‌ఎంలు, ఇతర పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్ర రాజశేఖర్ హత్యపై కేవీపీఎస్ ఆగ్రహం

**దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్**



**హన్మకొండ, నవంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ వెస్ట్ మండలంలోని 57వ డివిజన్ సమ్మయ్య నగర్ మెయిన్ కూడలిలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో ఎర్ర రాజశేఖర్ హత్యను ఖండిస్తూ ఈ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెస్ట్ మండల కార్యదర్శి దానబోయిన రాంబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికీ 142 కుల దురహంకార హత్యలు నమోదయ్యాయని, ప్రతి ఘటన కూడా అధికార యంత్రాంగ వైఫల్యానికి నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు. మతం, కులం, గ్రామ బహిష్కరణ పేరుతో అగ్రవర్ణాల ఆధిపత్యంలో దళితులు ఇంకా నలుగుతున్నారని పేర్కొన్నారు. ఎర్ర రాజశేఖర్‌ను వివాహానికి సపోర్ట్ చేశాడనే కారణంతో స్వంత అన్న పెట్రోల్ పోసి హత్య చేయడం అమానుషమని మంద సంపత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ రాజశేఖర్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, కుటుంబానికి 50 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే కుల దురహంకార హత్యలను అరికట్టేందుకు కులాంతర వివాహాల రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అయిత మారుతి, తవటం పెద్ద వెంకటయ్య, కోవాకుల రాములు, రావుల నవీన్, పులి శ్రీను, తవటం శేఖర్, దానబోయిన జంపన్న, రావుల రాజ్‌కుమార్, ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఇందిరాగాంధీ జయంతి, మహిళా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలు

**హనుమకొండ, నవంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

జిల్లా గ్రంథాలయ సంస్థ హనుమకొండ ఆధ్వర్యంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఆరవ రోజు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి కార్యక్రమంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా పాఠకులు, విద్యార్థినుల కోసం ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ బన్ను ఐలయ్య, సామాజిక కార్యకర్త డా. శ్రీదేవి, సంస్థ కార్యదర్శి కె. శశిజా దేవి, సిబ్బంది మలుసూరు, పురుషోత్తం రాజు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు గ్రంథాలయ పాఠకుల కోసం మెహందీ పోటీ నిర్వహించగా, పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు నిర్వహించిన మ్యూజికల్ చైర్ పోటీలో 40 మందికి పైగా పాఠకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. శశిజా దేవి, లైబ్రేరియన్ మలుసూరు, పురుషోత్తం రాజు, జూనియర్ అసిస్టెంట్ పి. సంతోష్ కుమార్, రికార్డు అసిస్టెంట్ మమత, ఇంటర్నెట్ సెక్షన్ నిర్వాహకులు రాజేష్, ఇతర గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వారం రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం (20-11-2025) ఉదయం 11 గంటలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు.



# విద్యారంగ అభివృద్ధిని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. నరసింహారావు**

**హన్మకొండ, నవంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు తీవ్ర విమర్శలు గుప్పించారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో బి. బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన పి.డి.ఎస్.యు సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నరసింహారావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలతో విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా రూ. 8,500 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ మెస్ బకాయిలు విడుదల కాకపోవడం వల్ల దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తే ముఖ్యమంత్రి స్వయంగా "ప్రైవేట్ కాలేజీల్లో విజిలెన్స్ దాడులు చేయిస్తాం" అని బెదిరించడం తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ గురుకులాల హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతుండటంతో విద్యార్థుల పరిస్థితి




దయనీయంగా మారిందని తెలిపారు. రెండున్నరేళ్లుగా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని నరసింహారావు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి, విద్యాశాఖ మంత్రిని నియమించాలి, యూనివర్సిటీ విద్యార్థులందరికీ ఉచిత మెస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు కేయూ ప్రధాన కార్యదర్శి వి. కావ్య, సహాయ కార్యదర్శి గణేష్, ఉపాధ్యక్షులు పి. అనూష, సాధన, వంశీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జేసీ ఆగ్రహంతో కదిలిన కమలాపూర్ రెవెన్యూ శాఖ

**క్వారీ తనిఖీలు, అక్రమ రవాణా - భూకబ్జాపై కఠిన చర్యలు**

**సమగ్ర విచారణలో భాగంగా సరైన నివేదికను జేసీకి పంపగలరా?**



**హన్మకొండ, నవంబర్ 19 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

కమలాపూర్ మండలంలో ఖనిజ తవ్వకాలు, అక్రమ రవాణా, ప్రభుత్వ భూముల ఆక్రమణపై వరుస ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ శాఖ కదిలింది. అంబాల క్వారీ వద్ద జరుగుతున్న అక్రమాలు ఉన్నతాధికారుల దృష్టికి చేరడంతో జాయింట్ కలెక్టర్ (జేసీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జేసీ ఆదేశాల మేరకు కమలాపూర్ తహసీల్దార్ సురేష్ మారపాక నేతృత్వంలోని రెవెన్యూ బృందం బుధవారం ఉదయం భారీ స్థాయిలో ఆకస్మిక దాడులు నిర్వహించింది. క్వారీ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని తెలుసుకునేందుకు తహసీల్దార్ విపులంగా ఆరా తీశారు. తవ్వకాల అనుమతులు, రాయల్టీ చెల్లింపులు, భూసర్వే వివరాలు, రాళ్ల తరలింపు, రవాణా స్లిప్పులు, జీపీఎస్ లాగ్స్, యాంత్రిక పరికరాల వినియోగం – అన్నీ సూక్ష్మంగా పరిశీలించారు. ఈ పరిశీలనల్లో ఆర్ఐ శ్రీనివాస్, మండల సర్వేయర్ గోపికృష్ణ, జీపీవో, వీఆర్ఏ మణికంఠలు పాల్గొన్నారు. పరీక్షల్లో ప్రభుత్వ భూములపై అక్రమంగా పెరుగుతున్న కట్టడాలు కూడా బయటపడ్డాయి. అనధికార నిర్మాణాలు, భూకబ్జాలపై వెంటనే నోటీసులు జారీ చేసిన రెవెన్యూ శాఖ, అవసరమైతే బుల్డోజర్లతో కట్టడాలు తొలగిస్తామని తహసీల్దార్ స్పష్టం చేశారు. "మొరం, ఇసుక పేరుతో జరుగుతున్న అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించం. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు పెట్టి, వాహనాలు జప్తు చేస్తాం" అని ఆయన హెచ్చరించారు. అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణకు ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు, డ్రోన్ సర్వేలు, రాత్రి పహారా, చెక్‌పోస్టుల బలోపేతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. జేసీ ఆగ్రహం నేపథ్యంలో రెవెన్యూ శాఖ వేగవంతంగా చర్యలు చేపట్టడంతో క్వారీ వద్ద ఉద్రిక్తత నెలకొంది. సేకరించిన అన్ని వివరాలను సమగ్ర నివేదికగా ఉన్నతాధికారులకు పంపేందుకు తహసీల్దార్ బృందం ప్రక్రియ ప్రారంభించింది. అక్రమ తవ్వకాలు, రవాణా, భూకబ్జాలపై ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యలను స్థానిక ప్రజలు స్వాగతించారు.

## జిల్లా కలెక్టర్‌ను అభినందించిన ఇంచార్జి మంత్రి పొంగులేటి

**జల సంరక్షణ కేటగిరి-2లో అవార్డు స్వీకరించిన కలెక్టర్...**

**వరంగల్, నవంబర్ 19 (జై భీమ్ న్యూస్)**



దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి-2లో వరంగల్ జిల్లాకు మొదటి స్థానం దక్కిన నేపథ్యంలో ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డుతో పాటు రూ. కోటి నగదు బహుమతిని స్వీకరించిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద బుధవారం హైదరాబాద్‌లో ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి కలెక్టర్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. జిల్లాలో జల సంరక్షణ చర్యలను విజయవంతంగా చేపట్టి రాష్ట్రానికి ప్రతిష్ఠ తెచ్చారని ప్రశంసించారు. జల వనరుల పరిరక్షణకు మరింత కృషి చేస్తూ ఆదర్శంగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.

## వరంగల్‌లో డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు

**ఇద్దరికి జైలు శిక్ష, 30 మందికి జరిమానాలు**

**వరంగల్, నవంబర్ 19 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన పోలీసులు 27 మందిని పట్టుకున్నారు. పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్, అదనపు డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు, ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగిన ఈ తనిఖీల్లో పట్టుబడిన వారిని గౌరవ మేజిస్ట్రేట్ కె. లక్ష్మీనారాయణ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం బొంత అశోక్ (కీర్తినగర్, వరంగల్), మొహ్మద్ ఇమ్రాన్ (చింతల్, వరంగల్) అనే ఇద్దరికి 2 రోజుల జైలు శిక్ష విధించి హుజూరాబాద్ సబ్ జైలుకు తరలించారు. మిగతా 25 మందికి మొత్తం ?24,400 జరిమానా విధించారు. అదే తనిఖీల్లో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 5 మందికి తలో ?2,500 జరిమానా విధించారు. ఈ చర్యలు రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా చేపట్టినవని, డ్రంకెన్ డ్రైవ్‌పై ఇకపై మరింత కఠినంగా వ్యవహరిస్తామని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. సుజాత తెలిపారు.

## ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యేలు నాగరాజు, స్వర్ణ నివాళులు



**హన్మకొండ, నవంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

దేశ సేవకై తన సంపూర్ణ జీవితాన్ని అంకితం చేసిన భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా హన్మకొండ డీసీసీ భవన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ – దేశ రాజకీయ చరిత్రలో అపూర్వమైన నాయకత్వం ప్రదర్శించిన ఇందిరాగాంధీ జాతీయ సమైక్యత, మహిళా సాధికారత, వ్యవసాయ%–%పారిశ్రామిక రంగాల అభివృద్ధికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో చూపిన నాయకత్వం దేశాన్ని అంతర్జాతీయ వేదికపై శక్తివంతంగా నిలిపాయని గుర్తుచేశారు. పేదల సంక్షేమం, శాంతి%–%భద్రతల పరిరక్షణ, దేశాభివృద్ధి కోసం జీవితాంతం శ్రమించిన ఇందిరమ్మ త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఇందిరాగాంధీ చూపిన ప్రజాసేవా మార్గం ప్రజల కోసం మరింత కృషి చేయడానికి శక్తినిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లిఫ్ట్‌లో ఇరుక్కుని బాలుడు మృతి

హైదరాబాద్ : నగరంలోని ఎల్లారెడ్డిగూడలో విషాద ఘటన చోటుచేసుకుంది. కీర్తి అపార్ట్‌మెంట్స్‌లో లిఫ్ట్‌లో ఇరుక్కొని బాలుడు మృతి చెందాడు. అపార్ట్‌మెంట్ అయిదో అంతస్తులో నివాసం ఉండే నరుసు నాయుడు చిన్న కుమారుడు హర్షవర్ధన్ (5) మధురానగర్‌లోని శ్రీనిధి పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం పాఠశాల నుంచి తల్లి, సోదరుడితో పాటు ఇంటికి వచ్చిన బాలుడు లిఫ్ట్‌లో అయిదో అంతస్తులోకి వెళ్లాడు. తిరిగి కిందికి దిగుతున్న క్రమంలో 4, 5 అంతస్తుల మధ్య లిఫ్ట్‌లో ఇరుక్కుపోయాడు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 6వ రోజు కార్యక్రమాలు విజయవంతం






**హనుమకొండ, నవంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు కార్యక్రమాలు కాకతీయ విశ్వవిద్యాలయంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ విభాగాధిపతి, సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ డైరెక్టర్ డా. మేఘనా రావు ఆర్. "వ్యక్తిగత, వృత్తిపరమైన విజయాల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాముఖ్యత" అనే అంశంపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సెషన్ నిర్వహించారు. డా. మేఘనా రావు మాట్లాడుతూ %-% వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం వంటి భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే పద్ధతులు, ఉదాహరణలను వివరించారు. పోటీ పరీక్షల్లో ఆంగ్లభాషను సమర్థవంతంగా ఎలా నిర్వహించుకోవాలనే అంశంపై కీలక సూచనలు అందించారు. ఈ సెషన్‌లో సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో లైబ్రరీ ఇన్‌చార్జ్ ఐజాక్ ప్రభాకర్, లైబ్రరీ అసిస్టెంట్ జవహర్, లైబ్రరీ సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో "డిజిటల్ యుగంలో లైబ్రరీల ప్రాముఖ్యత" అనే అంశంపై రంగోలి పోటీ నిర్వహించారు. ఈ పోటీలకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ %ఁ% బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ఆచార్య పి. అమరవేణి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ప్రొ. జె. కృష్ణవేణి, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. కె. బిక్షలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. న్యాయనిర్ణేతలు పరిశీలన అనంతరం రంగోలి పోటీలో మొదటి, రెండవ బహుమతులను ప్రకటించారు.

## కేయూ వ్యాయామ కళాశాలకు కొత్త ప్రిన్సిపాల్‌గా డా. పి. భాస్కర్



**హన్మకొండ, నవంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా వ్యాయామ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్టు) డా. పి. భాస్కర్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. వైస్%-%ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక సంవత్సర కాలానికి ఈ నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. డా. భాస్కర్ ప్రస్తుత ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. గతంలో కూడా ఆయన ఇదే కళాశాల ప్రిన్సిపాల్‌గా సేవలందించిన విషయం తెలిసిందే. నూతన నియామకంపై పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డా. భాస్కర్‌కు అభినందనలు తెలిపారు.

## కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను పరిశీలించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**కాజీపేట, నవంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

కాజీపేటలో నిర్మాణంలో ఉన్న రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి పరిశీలించారు. యూనిట్‌లో జరుగుతున్న పనుల పురోగతి, మౌలిక వసతుల నిర్మాణం, విభాగాల వారీగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై రైల్వే అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ %-% కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ 30 ఏళ్ల ప్రజా ఆకాంక్ష నెరవేరబోతోందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. భూములు కోల్పోయిన వారికి అన్యాయం జరగకుండా కఠినంగా పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. భూ బాధితులు మరియు స్థానికులకు యూనిట్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. గతంలో కేంద్ర రైల్వే మంత్రిని కలిసి భూ బాధితులకు ఉద్యోగాలు కల్పించాలని కోరిన విషయాన్ని గుర్తుచేశారు. ఉద్యోగాల అంశంపై పార్లమెంట్‌లో తన గళం వినిపిస్తానని తెలిపారు. మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మార్చి నెలలో ప్రారంభం కానుందని, ప్రతి ఏడాది దాదాపు 600 కోచ్‌లు తయారవుతాయని ఎంపీ వెల్లడించారు. పనుల్లో జాప్యం లేకుండా చూడాలని రైల్వే అధికారులకు సూచించారు. తరువాత రైల్వే అధికారులు యూనిట్ నమూనా, ప్రణాళికలు, ఏర్పాట్లపై వివరాలు ఎంపీకి అందించారు. కార్యక్రమంలో సీఎంఈ ఆనంద్, జీజీఎం మురళీకృష్ణ, డీజీఎం శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సురక్షితమైన, శుభ్రమైన వాతావరణం ఉండాలి

జిల్లాలో 'సురక్షిత%-%పరిశుభ్రమైన పాఠశాల ప్రచార కార్యక్రమం 5.0' పరిశీలన





**హన్మకొండ, నవంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర పరిశీలకులు ప్రొఫెసర్ డా. రవికాంత్ జిల్లాలో 'సురక్షితమైన%-%పరిశుభ్రమైన పాఠశాల ప్రచార కార్యక్రమం 5.0' అమలు పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి పీఎం శ్రీ బాలికల ఉన్నత పాఠశాల, బాలికల గురుకుల పాఠశాల, ఎల్కతుర్తి మండలం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్‌లను సందర్శించారు. తరగతి గదులు, వంటశాలలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, మరుగుదొడ్లు, ఆటస్థలాలు వంటి మౌలిక సదుపాయాల పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి సూచనలు అందించారు. తరువాత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్, ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. వెంకట్ రెడ్డి అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సురక్షితమైన, శుభ్రమైన వాతావరణం తప్పనిసరిగా ఉండాలి. పాఠశాల ఆహ్లాదకర వాతావరణం విద్యార్థులను ఆకర్షించేలా ఉండాలి. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా నియమిత స్వచ్ఛ వర్కర్లు పరిశుభ్రతను క్రమంగా నిర్వహించాలి. ఆవరణ పెద్దదైతే గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయం అందేలా మార్గదర్శకాలు జారీ చేస్తామని, వల్లు వేసేందుకు అవసరమైన పాఠశాలలను గుర్తించి నిధులు సమకూరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మోబిలైజింగ్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి బండారు మన్మోహన్, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్ రావు, జెండర్ కోఆర్డినేటర్ సునీత, ఎఎస్సీ రఘునందన్ రావు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## లొంగుబాటుకు ఎన్నో అవకాశాలు ఇచ్చాం: బండి

**కరీంనగర్,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**

నక్సలైట్లు అడవుల్లో చనిపోతుంటే.. అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు తీవ్రంగా వ్యాఖ్యానించారు. అమాయక నక్సలైట్లను రెచ్చగొట్టి వాళ్ల చావులకు కారకులయ్యారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఆయన మాట్లాడారు. నక్సల్స్ లొంగిపోవాలని పదేపదే కేంద్రం హెచ్చరిస్తూ వచ్చిందన్నారు. వారు జనజీవన స్రవంతిలో కలిస్తే మంచి భవిష్యత్ ఉండేదన్నారు. కానీ కొందరు పెడచెవిన పెట్టారని అన్నారు. నక్సలైట్లు చనిపోతే వాళ్ల తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల గుండెకోత మీకేం తెలుసు? నక్సలైట్ల తుపాకీని సమర్థించిన వారు కూడా నేరస్థులేనని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాది మాటంటే మాటే. మార్చిలోపు మావోయిజాన్ని పూర్తిగా అంతమొందిస్తాంఅని బండి సంజయ్ అన్నారు. ఆ మేరకు నక్సలిజం అంతం అవుతుందన్నారు. వారికి ప్రజల మద్దతు లేదన్నారు.

## సింగారం గ్రామంలో అధిక సాంద్రత పత్తి సాగుపై క్షేత్రస్థాయి దినోత్సవం






**ఐనవోలు, నవంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం (కె.వి.కె) మామునూరు, కేంద్రీయ పత్తి పరిశోధన స్థానం నాగపూర్ సంయుక్త ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగుపై క్షేత్రస్థాయి దినోత్సవం సింగారం గ్రామంలో నిర్వహించారు. రైతు కట్కూరి రాములు పత్తి క్షేత్రంలో ఈ కార్యక్రమం జరిగింది. కె.వి.కె కోఆర్డినేటర్ డా. ఎస్. బిందు మాధురి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సేద్య విభాగం శాస్త్రవేత్త డా. సిహెచ్. సౌమ్య మాట్లాడుతూ %-% అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం వల్ల కూలి ఖర్చులు తగ్గుతాయని, పంట కాలం తగ్గడంతో పాటు అధిక దిగుబడి సాధ్యమవుతుందని తెలిపారు. వరంగల్, హనుమకొండ జిల్లాల్లో ఇప్పటివరకు 625 ఎకరాల్లో ఈ పద్ధతిని అమలు చేస్తున్నట్లు వివరించారు. సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డా. రాజు మాట్లాడుతూ %-% ఈ విధానంతో గులాబీ పురుగు ఉధృతి తగ్గుతుందని, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు అనుసరిస్తే పంట రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించారు. రైతులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు తగిన శాస్త్రీయ సూచనలు అందించారు. అనంతరం పాల్గొన్న రైతులు కట్కూరి రాములు పత్తి క్షేత్రాన్ని సందర్శించి అధిక సాంద్రత సాగు వల్ల మెరుగైన దిగుబడి సాధ్యమవుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాశి విత్తన సంస్థ టెరిటరీ మేనేజర్ రాజి రెడ్డి, సేల్స్ ఆఫీసర్లు రాము, నాగరాజు, కె.వి.కె యంగ్ ప్రొఫెషనల్స్ హర్ష రెడ్డి, సాయి చంద్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఎఎన్ఎం పోస్టు దరఖాస్తుల పరిశీలనకు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశం

**వరంగల్, నవంబర్ 19 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పెద్దకొర్ల, కృష్ణరావ్ గాంధీ బాటిల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఒక ఎఎన్ఎం పోస్టు భర్తీ కోసం అర్హులైన మహిళా అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి. రంగా నాయుడు సంబంధిత అధికారులకు ఆదేశించారు. 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు మాత్రమే అర్హులు. అభ్యర్థులు ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల నుంచి ఎఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసి ఉండటం తప్పనిసరి. అదనంగా స్థానిక మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోస్టు భర్తీ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసేలా మండల స్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. అభ్యర్థుల అర్హత పత్రాల పరిశీలన 25-11-2025 సాయంత్రం 4 గంటలకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించనున్నారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం ఎంపికైన అభ్యర్థిని సంబంధిత పాఠశాలలో విధుల్లో చేరుస్తారని అధికారులు తెలిపారు.

# నష్టాల నుంచి గట్టెక్కిన మార్కెట్లు

స్వల్ప లాభాల్లో ముగింపు

**న్యూఢిల్లీ,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**

దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల నుంచి గ్టటెక్కాయి. ఐటీ, ఫైనాన్షియల్ షేర్లు రాణించడంతో మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 84,643.78 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత మార్కెట్లు కోలుకున్నాయి. ముడి చమురు ధరలు తగ్గడంతో పాటు బలమైన కొనుగోళ్లతో మార్కెట్లు లాభపడ్డాయి. ఇంట్రాడేలో 84,525.98 కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్టంగా 85,236.77 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 513.45 పాయింట్ల లాభంతో 85,186.47 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 142.60 పాయింట్లు పెరిగి 26,052.65 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 0.3శాతం పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4శాతం పడిపోయింది. నిఫ్టీ బ్యాంక్ వరుసగా మూడవ సెషన్‌లో కొత్తగా 59,264.25 పాయింట్ల వద్ద రికార్డు స్థాయికి చేరుకుంది. 0.54శాతం లాభాలతో 59,216.05 వద్ద ముగిసింది. ఐటీ ఇండెక్స్ 3శాతం, పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 1.2శాతం పెరిగింది. మీడియా ఇండెక్స్ 0.3శాతం, రియాలిటీ ఇండెక్స్ 0.4శాతం తగ్గాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మాక్స్ హెల్త్‌కేర్, ఇన్ఫోసిస్, విప్రో, టీసీఎస్ ఉండగా.. టీఎంపీవీ, కోల్ ఇండియా, మారుతి సుజుకి, అదానీ పోర్ట్స్, బజాజ్ ÷నాన్స్ నష్టపోయాయి. వెస్టర్న్ రైల్వేస్ నుంచి ఆర్డర్ సాధించినా జీఆర్ ఇన్ఫ్రాప్రాజెక్ట్స్ షేర్లు 2శాతం పడిపోయాయి. ఇన్ఫోసిస్ షేర్లు బైబ్యాక్ ఆఫర్ కంటే ముందు 4శాతం పెరగ్గా.. హిందూస్తాన్ యూనిలీవర్ షేర్లు దాదాపు 2శాతం వృద్ధిని నమోదు చేశాయి. బయోకాన్ షేర్ ధర 3శాతం తగ్గగా.. సెబీ హెచ్చరిక లేఖతో నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ షేర్ ధర 1.2శాతం పడిపోగా.. కెనడా విస్తరణ నేపథ్యంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేర్లు 4శాతం పెరిగాయి. భారత్ ఫోర్జ్, ఎం అండ్ ఎం ÷నాన్షియల్, ఎంసిఎక్స్ ఇండియా, హీరో మోటోకార్ప్, ఫెడరల్ బ్యాంక్, టైటాన్ కంపెనీ, ఎస్‌బీఐ, బీహెచ్‌ఈఎల్ వంటి 120కి పైగా స్టాక్‌లు బీఎస్ఇలో 52 వారాల గరిష్టాన్ని తాకాయి.

# పార్లమెంట్‌కు హాజరు కావాల్సి ఉంది

**బెయిల్ కోసం మిథున్ రెడ్డి పిటిషన్**

**విజయవాడ,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**

మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు హాజరయ్యేందుకు తనకు అనుమతి ఇవ్వాలంటూ ఏపీ మద్యం కుంభకోణం వ్యవహారంలో అరెస్టయిన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై బుధవారం ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలంటూ సిట్‌ను ఏసీబీ కోర్టు ఆదేశించింది. ఎంపీ మిథున్ రెడ్డి పిటిషన్‌పై తదుపరి విచారణ నవంబర్ 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మద్యం స్కాంలో ఏ4గా ఎంపీ మిథున్ రెడ్డి ఉన్నారు. ఆయన్ని ఈ ఏడాది జులై 19వ తేదీన సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. అంతకుముందు ఆయన్ని దాదాపు 7 గంటల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం ఆయన్ని అరెస్ట్ చేసి.. రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. నాటి నుంచి ఆయన జైలులోనే ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక నేపథ్యంతో తన ఓటు హక్కు వినియోగించుకొనేందుకు అనుమతి ఇవ్వాలంటూ కోర్టులో మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. అందుకు షరతులతో కూడిన బెయిల్‌ను ఆయనకు ఏసీబీ కోర్టు మంజూరు చేసింది. అనంతరం రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. ఇక న్యూయార్క్ వెళ్తున్న ఎంపీల ప్రతినిధి బృందంలో ఎంపీ మిథున్ రెడ్డికి కేంద్రం చోటు కల్పించింది. ఈ పర్యటనకు వెళ్లేందుకు అనుమితి ఇవ్వాలంటూ మరోసారి ఏసీబీ కోర్టును ఆయన ఆశ్రయించారు. షరతులతో కూడిన బెయిల్‌ను కోర్టు మంజూరు చేసింది. అక్టోబర్ 23 నుంచి నవంబర్ 4వ తేదీ వరకు ఆయన న్యూయార్క్‌లో పర్యటించారు. అనంతరం జైలు అధికారుల ఎదుట మిథున్ రెడ్డి లొంగిపోయారు. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. అందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే.

# గ్యాంగ్‌స్టర్ అన్మోల్ బిష్ణోయ్‌కు 11 రోజుల ఎన్ఐఏ కస్టడీ

**ఢిల్లీలోని పాటియాలా హౌస్‌కోర్టు ఆదేశం**

**న్యూఢిల్లీ,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**

ఎన్‌సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్యకేసుతో సహా పలు కేసుల్లో వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ అన్మోల్ బిష్ణోయ్ ను 11 రోజుల ఎన్ఐఏ కస్టడీకి ఢిల్లీలోని పాటియాలా హౌస్‌కోర్టు బుధవారంనాడు అప్పగించింది. అన్మోల్‌ను అమెరికా డిపోర్ట్ చేయడంతో అక్కడి నుంచి భారత్‌కు తరలించారు. అన్మోల్‌ను తీసుకువచ్చిన విమానం ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం ల్యాండ్ అయిన వెంటనే అతన్ని ఎన్ఐఏ అదుపులోకి తీసుకుంది. పాటియాలా హౌస్ కోర్టు ముందు హాజరుపరిచింది. బిష్ణోయ్ క్రైమ్ సిండికేట్‌లో అన్మోల్ పాత్రను ఎన్ఐఏ తరఫు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాహుల్ త్యాగి కోర్టుకు వివరించారు. ఈ నెట్‌వర్క్‌లో అన్మోల్ కీలక సభ్యుడని, 2022 నుంచి పరారీలో ఉన్నాడని, ప్రస్తుతం జైలులో ఉన్న లారెన్స్ బిష్ణోయ్ నడుపుతున్న టెర్రర్ గ్యాంగ్‌స్టర్ సిండికేట్‌లో అరెస్టయిన 19వ నిందితుడని తెలిపారు. టెర్రర్ గ్రూప్ ఆపరేషన్లకు అందుతున్న నిధులు, ఇతర సభ్యులను గుర్తించడం సహా విస్తృత స్థాయి సమాచారం వెలికితీసేందుకు అన్మోల్‌ను కస్టడీలోకి తీసుకుని విచారణ చేయాల్సి ఉంటుందని అన్నారు. కాగా, అన్మోల్‌పై రాజస్థాన్, పంజాబ్, మహారాష్ట్రలో 31 కేసులు నమోదయ్యాయి. ముంబైలో సంచలనం సృష్టించిన బాబా సిద్ధిఖీ హత్య కేసు నిందితులతో అన్మోల్ సంప్రదింపుల సాగించినట్టు ఎన్ఐఏ గుర్తించింది. 2022లో పంజాబీ గాయకుడు సిద్ధూమూసేవాలా హత్య కేసులోనూ అతను అభియోగాలను ఎదుర్కొంటున్నాడు. ఆయనపై రూ.10 లక్షల రివార్డును కూడా ఎన్ఐఏ ప్రకటించింది. ఈ ఏడాది ప్రారంభంలో అమెరికాలో అన్మోల్ పట్టుబట్టాడు. ఈనెల 18న అతనిని యూఎస్ బహిష్కరించింది.

# హిడ్మాను పట్టుకుని కాల్చారు

**మావోలు పోలీసుల ముందు లొంగిపోవాలి**

**మాజీ మావోయిస్ట్ జంపన్న కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**

పోలీస్ ఎన్‌కౌంటర్లో నిన్న మృతి చెందిన మావోయిస్ట్ నేత హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారని మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు జంపన్న ఆరోపించారు. ఈ అంశంపై జంపన్న మాట్లాడుతూ.. ఎన్‌కౌంటర్ తీరు పూర్తిగా పట్టుకుని కాల్చినట్లుగానే ఉందన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో మావోయిస్టులు అడవుల్లో ఉండి ప్రాణాలు కోల్పోకండని జంపన్న మావోలకు హితవు పలికారు. 'పోలీసులు ముందు లొంగిపోవడం అవమానకరం ఏమి కాదు.. ప్రజల్లో ఉండి ప్రజలకోసం పోరాటం చేయొచ్చని,ప్రాణాలతో ఉండడం చాలా ముఖ్యం అన్నారు. మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీలో తాను 17 ఏళ్ళ పాటు పని చేశానని, మావోయిస్టు పార్టీ ఇప్పుడు పూర్తిగా క్షీణించిందని ఆయన అన్నారు. భద్రత దళాలకు ఇన్‌ఫార్మార్ వ్యవస్థ గతం కంటే భారీగా పెరిగిందని, మరో వైపు మావోయిస్టులకంటే పోలీసులకు టెక్నాలజీ, అత్యాధునిక ఆయుధాలు ఉన్నాయని జంపన్న చెప్పారు. 'హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారు.. ఇది బూటకపు ఎన్‌కౌంటర్. ఎదురు కాల్పులు జరిగినట్లు ఎక్కడా ఆనవాళ్లు లేవు. ఏపీలో ఎవరినైనా చంపాలనుకుంటే అంతమంది మావోయిస్టులు యాక్షన్ చేయరు. ఏదైనా టార్గెట్‌లో యాక్షన్ చేయాలి అంటే ఐదు మందికి మించి ఉండరు. పదుల సంఖ్యలో యాక్షన్ అనేది పార్టీ అనుమతించదు. ఈ ఎపిసోడ్‌లో మధ్యవర్తిత్వం చేసిన వారు మోసం చేసినట్లు కనిపిస్తుందని జంపన్న వ్యాఖ్యానించారు. పార్టీలో హిడ్మాకు మంచి గుర్తింపు ఉంది. యాక్షన్ చేయడంలో హిడ్మా దిట్ట. నేను కేంద్ర కమిటీలో ఉన్న సమయంలో పలు సందర్భాల్లో హిడ్మాతో నాకు పరిచయం ఉంది. హిడ్మా యాక్షన్లో ఉన్నాడు అంటే.. సక్సెస్ చేసుకొనే వస్తాడు అనే నమ్మకం పార్టీలో ఉంది. యాక్షన్ చేయాలి అంటే ఒక వ్యక్తి నిర్ణయం ఉండదు. పార్టీ నాయకత్వం నిర్ణయం ప్రకారమే యాక్షన్ చేయాల్సి ఉంటుంది.హిడ్మా తరువాత మావోయిస్టు పార్టీ కనుమరుగైందనేది నేను నమ్మను. ఇక కేంద్ర కమిటీలో దేవ్ జీ , గణపతి, పల్లా రాజిరెడ్డి, గణెలిష్, సాగర్, జనార్దన్ తోపాటు ఇంకా కేంద్ర కమిటీలో ఉన్నారు. ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, బీహార్, మధ్య ప్రదేశ్‌లో ఇంకా మావోయిస్టులు సాయుధ పోరాటం చేస్తున్నారు.' అని జంపన్న ఆంధ్రజ్యోతితో తన అభిప్రాయాల్ని పంచుకున్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ గ్రేటర్ బెంగళూరు ఎన్నికల కమిటీ ప్రకటన

**జై భీమ్ న్యూస్, బెంగళూరు**

కర్ణాటక ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ముఖ్యమంత్రి చంద్రు నగరంలోని ఒక ప్రైవేట్ హెూటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ గ్రేటర్ బెంగళూరు అథారిటీ (%+దీదీూ%) ఎన్నికల సమన్వయ కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "బెంగళూరులో పరిస్థితి దారుణంగా ఉంది. గత 5 సంవత్సరాలుగా మూడు పార్టీలు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించలేదు, వార్డు స్థాయిలో ప్రజాప్రతినిధులు లేరు. ప్రపంచవ్యాప్తంగా సిలికాన్ సిటీగా పిలువబడే బెంగళూరు నేడు చెత్త నగరంగా మారింది. అవినీతి రాజకీయ నాయకులు, అధికారుల కారణంగా మౌలిక సదుపాయాలు పేలవంగా ఉన్నాయి. అవినీతిపరులు వేల కోట్లు దోచుకుంటున్నా కఠిన శిక్షలు పడటం లేదు" అని విమర్శించారు. జాతీయ సంయుక్త కార్యదర్శి పృథ్వీ రెడ్డి మాట్లాడుతూ %-% "కెంపేగౌడ నిర్మించిన బెంగళూరు గౌరవాన్ని తిరిగి స్థాపించే అవకాశం ఇప్పుడు వచ్చింది. నిజాయితీపరులైన ప్రతినిధులను ఎన్నుకోవాలి. ఆమ్ ఆద్మీ పార్టీ బెంగళూరులో సంస్థాగతంగా బలోపేతమైంది. ప్రపంచ స్థాయి విద్య, ఆరోగ్య వ్యవస్థలు, మౌలిక సదుపాయాలు అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. "వార్డు స్థాయిలో పార్టీ బలంగా ఉంది. నిజాయితీ కార్యకర్తలు సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో నిజాయితీ అభ్యర్థులతో అధికారం సాధించి సమూల సంస్కరణలు చేస్తాం" అని పృథ్వీ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో ప్రచార కమిటీ ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంతరావు, సంచిత్ సహవాని, రాష్ట్ర కోశాధికారి ప్రకాష్ నేడుంగాడి, బెంగళూరు నగర అధ్యక్షుడు డా. సతీష్ కుమార్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జగదీష్ వి. సదం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




**ఆమ్ ఆద్మీ పార్టీ GBBA ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు:**

సీతారాం గుండప్ప, వి. లక్ష్మీకాంత్ రావు, డా. ముఖ్యమంత్రి చంద్రు, సంచిత్ సహాని, ప్రకాష్ నేడుంగడి, బసవరాజ్ ముదిగౌడర్, జె. హరిహరన్, వి. గోపాల్, జగదీష్ వి. సదం, దర్శన్ జైన్, రవి కుమార్ ఎస్, ఉషా మోహన్, లోహిత్ హనుమాపూర్, సుష్మా వీర్, అయూబ్ ఖాన్, గురుమూర్తి బి, డా. సతీష్ కుమార్, జగదీష్ చంద్రసి, ఇలంగోవన్, జి. శాషావలి, అనిల్ నాచప్ప, అశోక్ మృత్యుంజయ, శశిధర్ సి. ఆరాధ్య, ఉమేష్ బాబు పిల్లెగౌడ, ధర్మశ్రీ, మరియా కనితా హుస్సేన్, అశ్విన్ శెట్టి మొదలైనవారు ప్రమోషన్ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు.

# మద్యం కుంభకోణంలో కీలక పరిణామం

**ధనుంజయ్, కృష్ణమోహన్ రెడ్డిలపై సిఐడి కేసు**

**ఎసిబి కోర్టు ముందు లొంగిపోవాలని హైకోర్టు ఆదేశం**

**అమరావతి,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**

ఏపీలోని మద్యం కుంభకోణం కేసులో రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితోపాటు బాలాజీ గోవిందప్పలకు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేస్తూ ఏసీబీ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని సీఐడీ వేసిన పిటిషన్‌ను బుధవారం ఏపీ హైకోర్టు విచారించింది. అందుకు పాక్షికంగా హైకోర్టు అనుమతించింది. నవంబర్ 26వ తేదీలోగా ఏసీబీ కోర్టు ముందు సరెండర్ కావాలని వారికి స్పష్టం చేసింది. రెగ్యులర్ బెయిల్ దాఖలు చేసుకొనేందుకు వారికి అనుమతి ఇచ్చింది. ప్రస్తుత ఉత్తర్వులతో సంబంధం లేకుండా మెరిట్స్ ఆధారంగా బెయిల్ పిటిషన్లపై విచారణ జరపాలని ఏసీబీ కోర్టుకు ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)తో విచారణ జరపాలని ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఈ దర్యాప్తులో తెలింది. ఈ స్కాంలో భారీగా అరెస్టులు జరిగాయి. ఈ స్కాంలో భారీగా నగదు పొందిన కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డి.. హైదరాబాద్ తోపాటు వివిధ ప్రాంతాల్లో ఆస్తులు కూడబెట్టాడు. వాటిని సైతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఇక ఈ విచారణలో అతడు వెల్లడించిన అంశాలు ఆధారంగా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఏ 31గా ధనుంజయ్ రెడ్డి, ఏ 32గా కృష్ణమోహన్ రెడ్డితోపాటు ఏ 33గా బాలాజీ గోవిందప్ప ఉన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో ఈ ముగ్గురికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఏసీబీ కోర్టు జారీ చేసిన ఆ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఏపీ హైకోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది.

# ఉమామహేశ్వర రిజర్వాయర్ వద్దేవద్దు

**భూముల జోలికి వస్తే ఖబర్దార్.. హెచ్చరించిన బల్మూర్ రైతులు**

**నాగర్ కర్నూల్,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ నాయకులు కమిషన్లకు కక్కుర్తిపడి ఉమామహేశ్వర రిజర్వాయర్ ను నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని బల్మూరు రైతులు ఆరోపించారు. భూముల జోలికి వస్తే ఖబర్దారని రైతులు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పంట బోనస్ ఇవ్వడానికి మొఖం లేదు కానీ రిజర్వాయర్ కడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలంలో ఉమామహేశ్వర రిజర్వాయర్ కోసం ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి గుడి నుంచి తహసీల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. ఎన్నికల సమయంలో ఆలయం ఎదుట హామీలిచ్చి రిజర్వాయర్‌ను కట్టమని చెప్పినా నాయకులే నేడు రైతులకు అవసరం లేని రిజర్వాయర్ నిర్మించేందుకు బలవంతంగా భూములు లాక్కోవాలని చూస్తే సహించబోమని అన్నారు. కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు, ఇంజినీర్లను బతికించడానికి ప్రాజెక్టును కడుతున్నారని విమర్శించారు. ప్రాజెక్టు జోలికి రావొద్దని కోరారు. ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని, రిజర్వాయర్ కోసం విలువైన మా భూములు ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ప్రజాస్వామిక దేశంలో రాజరీక పాలన సాగదని హెచ్చరించారు.

# ఒప్పందాలు, పెట్టుబడులు అంటూ.. హడావిడి

**11 ఏళ్లుగా ప్రజలను మోసం చేస్తున్న బాబు, జగన్**

**మీడియా సమావేశంలో వైఎస్ షర్మిల విమర్శలు**

**అమరావతి,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**

ఒప్పందాలు, పెట్టుబడులు అంటూ.. గత 11 ఏళ్లుగా చంద్రబాబు, జగన్ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల ఆరోపించారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2014-19 మధ్య కాలంలో 3 సమ్మిట్‌లు పెట్టి 1,761 ఒప్పందాలు కుదుర్చుకున్నారని, రూ.19 లక్షల కోట్ల పెట్టుబడులు, 30 లక్షల ఉద్యోగాలు వస్తాయని ప్రకటించారని తెలిపారు. 2019-24 మధ్య జగన్ చేసిన 387 ఒప్పందాలతో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారని అన్నారు. రెండు ప్రభుత్వాలు 11 ఏళ్లలో 50 లక్షల ఉద్యోగాలు ఎవరికి ఇచ్చారని ప్రశ్నించారు. విశాఖలో సిఐఐ భాగస్వామ్య సదస్సు-2025లో జరిగిన ఒప్పందాలు, వచ్చే పెట్టుబడులకు సంబంధించి అఫిడవిట్ సమర్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలకు జరిగే వాస్తవ ప్రయోజనంపై లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కోరారు. 613 ఎంఒయులు, రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.31 లక్షల ఉద్యోగాలు వివరాలు స్టాంప్ పేపర్‌పై రాసి సంతకం చేసి ఇవ్వాలని కోరారు. ఈ మేరకు స్టాంప్ పేపర్‌ను సిఎం చంద్రబాబుకు పంపించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 80 లక్షల మంది రైతులుంటే కేవలం 46 లక్షల మందికే అన్నదాత సుఖీభవ సాయం అందిస్తున్నారని చెప్పారు. మొంథా తుపాను కారణంగా 20 లక్షల ఎకరాల్లో నష్టం జరిగితే కేవలం 4 లక్షలకు కుదించారని చెప్పారు. ఉక్కు పరిశ్రమపై సిఎం చంద్రబాబు మాటలు దారుణమన్నారు.

# 22న ఆగేయ బంగాళాఖాతంలో అల్పపీడనం

**భారత వాతావరణ కేంద్రం వెల్లడి**

**అమరావతి,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**

నైరుతి బంగాళాఖాతం, పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకూ విస్తరించి ఉందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నెల 22న ఆగేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, అనంతరం అది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ తదుపరి 48 గంటల్లో మరింత బలపడే అవకాశముందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. అదే విధంగా కొమోరిన్ పరిసర ప్రాంతాలపై మంగళవారం ఏర్పడిన అల్పపీడనం బుధవారం ఉదయానికి లక్షద్వీప్ దీవులకు సరిహద్దు, మాల్దీవుల ప్రాంతాలకు విస్తరించిందని తెలిపింది. దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించిందని పేర్కొంది. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతుందని వెల్లడించింది. వీటి ప్రభావంతో గురువారం ఉత్తర కోస్తా, యానాంలో పొడి వాతావరణం, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో ఒకట్రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.

# మైనర్ ర్యాష్ డ్రైవింగ్‌కు నిండు గర్భిణి మృతి

**రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చి ఢీకొన్న కారు**

**ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఘటన**

**సిడ్నీ,నవంబర్19(జై భీమ్ న్యూస్):**

ఓ మైనర్ ర్యాష్ డ్రైవింగ్‌కు 8 నెలల గర్భిణి మృత్యువాత పడింది. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు దాటుతుండగా అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో భారత్‌కు చెందిన ఈ మహిళ మృతి చెందారు. మృతురాలు 8 నెలల గర్భిణి కావడం మరింత విషాదకరం. గత వారాంతంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భారత్‌కు చెందిన 33 ఏళ్ల సమన్విత ధారేశ్వర్ కుటుంబం హార్న్స్‌బై ప్రాంతంలో నివాసముంటోంది. 8 నెలల గర్భిణి అయిన సమన్విత తన భర్త, మూడేళ్ల కుమారుడితో కలిసి సమీపంలోని పార్క్ వద్దకు వాకింగ్‌కు వెళ్లారు. ఈ క్రమంలోనే ఫుట్‌క్రాస్ వద్ద రోడ్డు దాటుతుండగా.. వేగంగా వచ్చిన బీఎండబ్ల్యూ కారు ఆమెను బలంగా ఢీకొట్టింది.ఈ ఘటనలో తీవ్రగాయాలపాలైన సమన్వితను హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గర్భస్థ శిశువు ప్రాణాలు కూడా దక్కలేదని తెలిపారు. మరికొన్ని వారాల్లో డెలివరీ కావాల్సిఉండగా.. ఈ లోగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో సమన్విత భర్త కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రమాదానికి కారణమైన బీఎండబ్ల్యూ కారును నడిపింది 19 ఏళ్ల ఆరోన్ పపాజోగ్లుగా గుర్తించారు. నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. మృతురాలు సమన్విత స్థానికంగా ఉన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలో టెస్ట్ అనలిస్ట్‌గా పనిచేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనతో ఆమె కుటుంబం విషాదంలో మునిగిపోయింది.

# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు





**ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు**
**ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి**
**సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ**

**పుట్టపర్తి,నవంబర్19(జై భీమ్ న్యూస్):**

సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుదైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారనిపేర్కొన్నారు.

# పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్





**ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం**
**ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం**
**జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ**

**హైదరాబాద్,నవంబర్19(జై భీమ్ న్యూస్):**

పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

# శతజయంతికి ఆహ్వానం అదృష్టం

**బాబా సేవలు చిరస్మరణీయం: ఐశ్వర్యా రాయ్**

**పుట్టపర్తి,నవంబర్19(జై భీమ్ న్యూస్):**

సత్యసాయి శతజయంతికి తనను ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నానని నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ పేర్కొన్నారు.. సత్యసాయి బోధనలు ప్రపంచానికి మార్గదర్శనం చేశాయన్నారు.. సత్యసాయి ట్రస్ట్ ఎన్నో విద్యా సంస్థలు పెట్టి పేదలకు ఉచిత విద్య అందిస్తోందని కొనియాడారు. తాజాగా సత్యసాయి శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో ఐశ్వర్యరాయ్ ప్రసంగించారు. ప్రజలకు సత్యసాయి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సత్యసాయి జన్మించి వందేళ్లు గడిచింది. ఆయన భౌతికంగా మనతో లేకపోయినా.. లక్షలాది మంది గుండెల్లో ఎప్పుడూ కొలువై ఉంటారు. బాబా నేర్పిన పాఠాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. సత్యసాయి బాబా ఆచరించిన విధానాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయన్నారు. ఆయన ఎప్పుడూ ఒక మాట చెప్పేవారు. 'నిజమైన నాయకత్వం అంటే భగవంతుడికి, ప్రజలకు సేవ చేయడం' అని వివరించేవారని గుర్తు చేసుకున్నారు. సత్యసాయి ఛారిటీ చేస్తున్న సేవలను కొనియాడుతూ.. ఈ ఛారిటీ ద్వారా వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందుతోందని తెలిపారు. సత్యసాయి ట్రస్ట్ ద్వారా నెలకొన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వందలాది మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు.



# పార్టీలో ఉంటూనే సొంతవారిపై పోస్టులు

**ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదు**
**కార్యకర్తలకు బిజెపి చీఫ్ రామ్ హెచ్చరిక**

**హైదరాబాద్,నవంబర్ 19(జై భీమ్ న్యూస్) :**

పార్టీ కార్యకర్తలకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వార్నింగ్ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా సరే ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం అని హెచ్చరించారు. టైమ్ కూడా ఇవ్వం అని, అవసరం అయితే జైలుకు పంపిస్తాం అని కార్యకర్తలతో అన్నారు. కొందరు తాము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వంను అస్సలు చంపుకోవద్దని సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి రామచందర్ రావు విజ్ఞప్తి చేశారు. బీజేపీ సోషల్ మీడియా, లీగల్ సెల్ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడారు. 'పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం, టైమ్ కూడా ఇవ్వం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫేక్ అకౌంట్స్ ద్వారా బీజేపీపై పోస్టులు పెడుతున్నాయి. పార్టీ నేతలు ఒక మంత్రి దగ్గరకు వెళితే.. పిర్యాదు చేసేందుకు వెళ్లారని రాశారు. ఆ పేపర్ మీద రూ.5 కోట్ల పరువు నష్టం దావా వేశాం. మేము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారు. కేసులు పెట్టి జైలుకు పంపిస్తాం. ఇప్పటికే కేసులు పెట్టాం. పార్టీ మీద ఎవరు పోస్టులు చేసినా కౌంటర్ ఇవ్వండి. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదు. దమ్ముంటే ముందుకు వచ్చి మాట్లాడండి' అని రామచందర్ రావు అన్నారు. 'డబ్బులిస్తే ఏది పడితే అది రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఎవరిని ఉపేక్షించేది లేదు. యూట్యూబ్‌లో మాట్లాడుతున్నారు. ఒకరు దుబాయ్, మరొకరు అమెరికాలో ఉండి తిడుతున్నారు. మీరు ఇండియాకు రండి మీ సంగతి చెబుతాం. పార్టీ కార్యకర్తలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ నేతలు ఎవరిని ప్రోత్సహించినా, వాటిని ఫార్వర్డ్ చేసినా సిరియస్ యాక్షన్ ఉంటుంది. నా మీద కూడా ఫేక్ వార్తలు వస్తాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు వార్నింగ్ ఇస్తున్నా, మా మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేయకండి. సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాం.. మీ వ్యక్తిత్వంను చంపుకోవద్దని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కోరారు.

# రెండ్రోజుల ఎన్‌కౌంటర్లు బూటకం

**అదుపులోకి తీసుకుని దారుణంగా కాల్చివేత**
**కోర్టులో హాజరు పర్చకుండా ఎన్‌కౌంటర్**
**ఎన్‌కౌంటర్లపై న్యాయవిచారణకు సిపిఎం డిమాండ్**

**విజయవాడ,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ఏజెన్సీలో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టులను ముందుగానే నిర్బంధించి, అరెస్టు చేసి కోర్టు ముందు ఉంచే అవకాశం ఉన్నప్పటికీ పోలీసులు అన్యాయంగా బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని వార్తలు వచ్చాయన్నారు. చట్ట విరుద్ధమైన బూటకపు ఎన్‌కౌంటర్లను సీపీఎం ఖండిస్తుందని తెలిపారు. విజయవాడ, ఏలూరు, కాకినాడ వంటి నగరాల్లో పోలీసులు దాడులు చేసి 50 మందికి పైగా మావోయిస్టులు, వారి అనుయాయులను నిర్బంధించారన్నారు. వివిధ చోట్ల నిర్బంధించబడిన వీరిని వెంటనే సంబంధిత న్యాయ స్థానాల ముందుంచాలని కోరారు. అమాయక గిరిజనులను మావోయిస్టులకు సహకరిస్తున్నారని, మిలిషియాగా పనిచేస్తున్నారని పోలీసులు వివిధ రూపాల్లో వేధిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. వేధింపులను, నిర్బంధాన్ని వెంటనే నిలిపివేయాలని సీపీఎం నేత శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఃాగా.. రాష్ట్రంలోని వివిధ జిల్లాలో పట్టుబడ్డ 50 మంది మావోయిస్టులను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. వైద్య పరీక్షల అనంతరం వారందరినీ పోలీసులు న్యాయమూర్తి ముందు ఉంచారు. వీరికి కోర్టు రిమాండ్ విధించింది. నిన్న అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఐదుగురు మావోయిస్టులు మరణించారు. అలాగే ఈరోజు కూడా అదే ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగగా... కీలక నేతలు హతమైన విషయం తెలిసిందే.

# చంద్రబాబు కాపీనేత..

**ఏది మంచిదైతే అది తనదేనని ప్రచారం**
**వైసిపి రైతుభరోసాకు కాపీయే అన్నదాత సుఖీభవ**
**మాజీమంత్రి కురసాల కన్నబాబు విమర్శలు**

**కాకినాడ,నవంబర్ 19(జై భీమ్ న్యూస్):**

చంద్రబాబు ఒక కాపీ నేత.. ఎక్కడైనా ఒక బెస్ట్ ఉంటే దాన్ని తీసుకుని ఇది నాదేనని చెప్పుకోవటంలో దిట్ట అని వైసీపీ మాజీమంత్రి కురసాల కన్నబాబు అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం.. వైసీపీ రైతు భరోసా పథకానికి కాపీ.. రైతులను అప్పుల కోసం తిరగొద్దనే లక్ష్యంతో రైతు భరోసా పథకం తెచ్చిన జగన్.. గతంలో చంద్రబాబు హయాంలో ఎన్నికల హామీలు ఎగ్గొట్టడం అలవాటు అయింది. కానీ, జగన్ ఇచ్చిన.. ఇవ్వని హామీలు కూడా అమలు చేశారని పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు అన్నదాత సుఖీభవ పథకం- పీఎం కిసాన్ కు అదనమని చెబుతున్నారు.. తొలి ఏడాది రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టారని మాజీమంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. అయితే, గత వైసీపీ హయంలో 53 లక్షల మందికి పథకాన్ని అమలు చేస్తే.. చంద్రబాబు ప్రభుత్వం 7 లక్షల మందికి ఎగ్గొట్టారు అని మాజీ మంత్రి కన్నబాబు పేర్కొన్నారు. 7 లక్షల మందికి తగ్గటమంటే రాష్ట్రంలో రైతులు వ్యవసాయాన్ని వదిలేశారు.. లేకుంటే వలస వెళ్లారు.. వాళ్లకు వ్యవసాయం గిట్టుబాటు కావటం లేదా.. అంటే ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా.. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 53 లక్షల మందికి 34 వేల కోట్లకు పైగా ఇచ్చారు.. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్క రైతుకు 40 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక, ఇప్పటి వరకు రూ. 4,685 కోట్లు మాత్రమే ఇచ్చారని కురసాల కన్నబాబు తెలిపారు. ఇవ్వాల్సిన దాని కన్నా ఇంచుమించి 17 వేలకోట్లు కోత పెట్టారు.. కూటమి ప్రభుత్వం రైతులకు మొత్తం 16,746 కోట్లు బాకీ పడింది.. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేసిన ఘటన జగన్ కి దక్కింది.. భూ యజమాని హక్కులు కాపాడుతూ సీసీఆర్సీ కార్డులు తీసుకువచ్చాం.. ఇప్పుడు కౌలు రైతులకు ఈ పథకం వర్తింపజేయలేదు.. రైతుల పట్ల మీకు చిత్తశుద్ధి లేదు.. అన్నీ సంక్షేమ పథకాలు కూడా కౌలు రైతులకు అందించిన ఘనత ఒక్క జగన్ దే.. ఏరుదాటాక తెప్ప తగలేసినట్లుగా వారిని కౌలు రైతులను చంద్రబాబు వదిలేశారని వైసీపీ నేత కన్నబాబు అన్నారు.

# సల్మాన్ ఖాన్ ఇంట డబుల్ సంబరాలు... ఎందుకంటే...!



బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కుటుంబంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఒకే రోజు రెండు పెళ్లిళ్ల వార్షికోత్సవాలు రావడంతో ఖాన్ ఫ్యామిలీ అంతా ఒకచోట చేరి సందడి చేసింది. సల్మాన్ తల్లిదండ్రులు సలీం ఖాన్, సల్మా ఖాన్‌లతో పాటు ఆయన సోదరి అర్పితా ఖాన్ శర్మ, ఆయుష్ శర్మల పెళ్లి రోజు వేడుకలను నవంబర్ 18న కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య ఆనందంగా జరుపుకున్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను కుటుంబ సభ్యులు తమ సోషల్ మీడియా ఖాతాల్లో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. సల్మాన్ సోదరుడు సోహైల్ ఖాన్ కుమారుడు నిర్వాన్ ఖాన్ షేర్ చేసిన ఒక ఫొటోలో ఖాన్ కుటుంబ సభ్యులందరూ ఒకే ఫ్రేమ్‌లో కనిపించారు. సలీం ఖాన్, సల్మా ఖాన్, సల్మాన్, సోహైల్, అర్బాజ్, అర్పిత, ఆయుష్, అల్విరా అగ్నిహోత్రి తదితరులు నవ్వుతూ ఫొటోలకు పోజులిచ్చారు. ఈ సెలబ్రేషన్స్‌లో రెండు అందమైన కేకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఒక కేక్‌పై సలీం, సల్మాల పేర్ల మొదటి అక్షరాలు '%వా వా%' అని, మరో కేక్‌పై అర్పిత, ఆయుష్‌ల పేర్ల మొదటి అక్షరాలు '%వూ వూ%' అని ఉన్నాయి. సలీం-సల్మాలది 61వ వార్షికోత్సవం కాగా, అర్పిత-ఆయుష్‌లది 11వ వార్షికోత్సవం అని తెలిపేలా కేకులపై నంబర్లు పెట్టారు. అర్పితా ఖాన్ షేర్ చేసిన వీడియోల్లో సలీం-సల్మా దంపతులు కేక్ కట్ చేస్తుండగా కుటుంబ సభ్యులు చప్పట్లతో వారిని ఉత్సాహపరిచారు. మరో వీడియోలో ఆయుష్ శర్మ హెలెన్‌కు కేక్ తినిపిస్తున్న దృశ్యం కనిపించింది. ఈ ఫొటోలు, వీడియోలు ఖాన్ ఫ్యామిలీ మధ్య ఉన్న బలమైన అనుబంధాన్ని, ప్రేమను తెలియజేస్తున్నాయని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

# నటనకు వీడ్కోలు.. రిటైర్మెంట్ తేదీ ప్రకటించిన నటి తులసి!



ప్రముఖ నటి, ఎన్నో చిత్రాల్లో తల్లి పాత్రలతో మెప్పించిన తులసి తన సినీ ప్రస్థానానికి ముగింపు పలకాలని నిర్ణయించుకున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీతో తాను నటన నుంచి వైదొలగుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ వార్త సినీ వర్గాల్లో, అభిమానుల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది. మూడున్నర నెలల వయసులోనే 'జీవన తరంగాలు' చిత్రంతో కెమెరా ముందుకు వచ్చిన తులసి, తన సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు చెబుతున్నట్లు తెలిపారు. తన తల్లి అలనాటి నటి సావిత్రికి స్నేహితురాలు కావడంతో, ఆ చిత్రంలో ఉయ్యాలలో పసిపాప పాత్రలో ఆమె నటించారు. ఆ తర్వాత నాలుగేళ్ల వయసు నుంచి బాలనటిగా తెలుగు, తమిళం, కన్నడ, భోజ్‌పురి భాషల్లో ఎన్నో చిత్రాలు చేశారు. కొన్ని సినిమాల్లో కథానాయికగా కూడా నటించి గుర్తింపు పొందారు. కన్నడ దర్శకుడు శివమణిని వివాహం చేసుకున్న తర్వాత కొంతకాలం నటనకు విరామం ఇచ్చారు. అనంతరం క్యారెక్టర్ ఆర్టిస్టుగా రీఎంట్రీ ఇచ్చి, తల్లిగా నటించి ప్రేక్షకుల మనసులో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. గత కొంతకాలంగా సినిమాలను తగ్గించుకున్న ఆమె, సాయిబాబాపై తనకున్న భక్తిని తరచూ చాటుకుంటున్నారు. ఈ క్రమంలోనే, డిసెంబర్ 31న సాయిబాబా దర్శనానికి వెళుతున్నానని, అదే రోజు తన నటన జీవితానికి చివరి రోజని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు. దీంతో ఆమె సినీ ప్రయాణం ముగియనుంది.





# ధనుష్ మేనేజర్ శ్రేయాస్‌పై నటి మాన్య కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ పేరు మరోసారి వార్తల్లోకెక్కింది. ఈసారి ఆయన మేనేజర్ శ్రేయాస్ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ప్రముఖ తమిళ టీవీ నటి మాన్య ఆనంద్, శ్రేయాస్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. ఓ కొత్త సినిమా అవకాశం కోసం ఆయన తనను "కమిట్‌మెంట్" అడిగాడని ఆమె ఓ ఇంటర్వ్యూలో సంచలన ఆరోపణలు చేశారు. మాన్య తన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "ధనుష్ మేనేజర్ శ్రేయాస్ ఓ కొత్త సినిమా కోసం నన్ను సంప్రదించారు. సినిమాకు కమిట్‌మెంట్ ఇవ్వాలని అడిగారు. ఎలాంటి కమిట్‌మెంట్ అని నేను ప్రశ్నించాను. సినిమా కోసం అలాంటి షరతులు అంగీకరించేందుకు నేను సిద్ధంగా లేనని చెప్పాను. అప్పుడు అతను, 'ధనుష్ సర్ అయినా ఒప్పుకోరా?' అని అడిగాడు" అని వివరించారు. మాన్య ఆరోపిస్తూ, తాను తిరస్కరించినా శ్రేయాస్ చాలాసార్లు ఫోన్ చేసి, ధనుష్ నిర్మాణ సంస్థ వుండర్‌బార్ ఫిల్మ్స్ లొకేషన్‌కు పంపాడని, స్క్రిప్ట్ చదవాలని ఒత్తిడి చేశాడని చెప్పారు. "మేము నటులం, నటించడం మా పని. అవకాశాలు ఇవ్వండి కానీ ప్రతిఫలంగా ఏమీ ఆశించవద్దు. ఇండస్ట్రీలో ఈ పద్ధతికి ముగింపు పలకాలి" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సినిమా కోసం మరో మేనేజర్ కూడా తనను ఇలాగే సంప్రదించాడని ఆమె వెల్లడించారు. 'వనత్తై పోలా' అనే తమిళ టీవీ సీరియల్‌తో మాన్య ఆనంద్ బాగా ప్రాచుర్యం పొందారు. ప్రస్తుతం ఆమె చేసిన ఆరోపణలతో కూడిన ఇంటర్వ్యూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అయితే ఈ ఆరోపణలపై ఇప్పటివరకు ధనుష్ బృందం గానీ, మేనేజర్ శ్రేయాస్ గానీ స్పందించలేదు.



## బాలకృష్ణ 111వ చిత్రంలో హీరోయిన్‌గా లేడీ సూపర్‌స్టార్



అధికారిక ప్రకటననందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం '%చీదీఖ%111' నుంచి ఓ అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో కథానాయికగా లేడీ సూపర్‌స్టార్ నయనతార నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. మంగళవారం నయనతార పుట్టినరోజును పురస్కరించుకుని ఈ విషయాన్ని వెల్లడించింది.ఈ సందర్భంగా దర్శకుడు గోపీచంద్ మలినేని తన ఎక్స్ ఖాతాలో.. "క్వీన్ నయనతార గారికి %చీదీఖ%111 ప్రపంచంలోకి స్వాగతం. మా కథలో ఆమె శక్తి, గాంభీర్యం ఉన్నందుకు గౌరవంగా భావిస్తున్నాం. మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. మిమ్మల్ని త్వరలో సెట్‌లో కలుసుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం" అని పోస్ట్ చేశారు. నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ కూడా నయనతారకు స్వాగతం పలుకుతూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది.'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇది ఒక చారిత్రక ఇతివృత్తంతో రూపొందుతుండగా, బాలకృష్ణను మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో చూపించనున్నట్లు సమాచారం.ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్న ఈ సినిమాను నవంబర్‌లో లాంఛనంగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కోసం రాజస్థాన్‌లోని పలు అందమైన లొకేషన్లను చిత్ర యూనిట్ పరిశీలించింది. బాలయ్య, నయన్ కాంబోలో ఇది మరో బ్లాక్‌బస్టర్ అవుతుందని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# వైజాగ్‌లో 'అఖండ 2' సందడి.. 'జాజికాయ' పాట విడుదల

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'అఖండ 2: తాండవం'. ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా నిన్న వైజాగ్‌లో చిత్రంలోని "జాజికాయ జాజికాయ" అనే పాటను విడుదల చేశారు. ఈ చిత్రంలో బాలకృష్ణ సరసన సంయుక్తా మేనన్ నటిస్తుండగా, రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. "నాది, బోయపాటిది సినిమా వస్తుందంటేనే ఇంట గెలిచినట్లు. ఇప్పుడు 'అఖండ 2'తో రచ్చ గెలవడానికి సిద్ధమవుతున్నాం. ఇప్పటికే 'అఖండ తాండవం' పాటతో హిందీ ప్రేక్షకులకు మా తొలి దెబ్బ రుచి చూపించాం. ఇప్పుడు విడుదల చేసిన 'జాజికాయ' పాట ఐటెం సాంగ్ కాదు, కుటుంబ పండగలో వచ్చే గీతం," అని స్పష్టం చేశారు. "సనాతన హిందూ ధర్మం మన జాతి మూలం. ఆ ధర్మం చెప్పే శక్తిని, పరాక్రమాన్ని, గౌరవాన్ని ఈ సినిమాలో చూస్తారు," అని బాలకృష్ణ ఉద్ఘాటించారు. దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. "ఈ చిత్రంలో ఉన్న ఏకైక మాస్ పాట 'జాజికాయ'. ఇది పుట్టినరోజు వేడుక నేపథ్యంలో వస్తుంది. ఈ పాటలో బాలకృష్ణను మరో కోణంలో చూస్తారు," అని తెలిపారు. కథానాయిక సంయుక్తా మేనన్ మాట్లాడుతూ.. బాలయ్య-బోయపాటి కలయిక అనగానే మరో ఆలోచన లేకుండా సినిమా ఒప్పుకున్నానని, తన పాత్రలో కొన్ని సస్పెన్స్ అంశాలు ఉంటాయని అన్నారు. ఈ చిత్రంలో ఆది పినిశెట్టి, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM